నేటి నిజం
తెలుగు దినపత్రిక
website:www.netinijam.com
E-mail : netinijam93@gmail.com
హైదరాబాద్ మంగళవారం 4-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 176 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణ పోరాటయోధులకు సముచిత గౌరవం : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, ఏప్రిల్ 3: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పోరాటయోధులకు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌స్పష్టం చేశారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. పోరాట వీరుల చరిత్రను గత పాలకులు ప్రపంచానికి తెలియనివ్వకుండా అడ్డుపడ్డారని మండిపడ్డారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య వంటి వీరుల పోరాటాలకు గుర్తింపుగా జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు

రేపటి పదో తరగతి పరీక్ష వాయిదా పడలేదు: పాఠశాల విద్యాశాఖ

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ పాఠశాల-1లో సోమవారం ఉదయం తెలుగు ప్రశ్నాపత్రంబయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రేపటి పరీక్ష వాయిదా వేసినట్లు సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ కథనాలపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ స్పందించింది. రేపటి పదో తరగతి పరీక్ష వాయిదా పడలేదని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. రేపట్నుంచి ఈ నెల 13వ తేదీ వరకు అన్ని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేసింది.ఇక తెలుగు ప్రశ్నాపత్రాన్ని వాట్సాప్ ద్వారా బయటకు పంపిన వ్యవహారంలో నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన ప్రకటించారు. ప్రశ్నాపత్రాన్ని బయటకు పంపిన ఉపాధ్యాయుడు బందప్ప, మరో ఇన్విజిలేటర్ సమ్మప్ప, చీఫ్ సూపరింటెండెంట్ శివకుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ గోపాల్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఆదేశాలు జారీ చేసినట్లు శ్రీ దేవసేన తెలిపారు.

మహారాష్ట్ర నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

హైదరాబాద్ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్‌లోకి మహారాష్ట్ర నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. మహారాష్ట్ర ముస్లిం మైనారిటీ నేత సయ్యద్ అబ్దుల్ ఖదీర్ మౌలానా ఇతర ముఖ్య నేతలు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కేసీఆర్ గులాబీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సయ్యద్ అబ్దుల్ ఖదీర్ మౌలానా మహారాష్ట్రకు చెందిన ప్రముఖ నేత. ఎన్‌సిపి ఉపాధ్యక్షుడు. మహారాష్ట్రలోని ఔరంగబాద్ సెంట్రల్ నియోజకవర్గం నుంచి 2019 సంవత్సరంలో ఎన్‌సిపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. గతంలో ఎన్‌సిపి జాతీయ పార్టీ ఉపాధ్యక్షులుగా, మహారాష్ట్ర ఎన్‌సిపి మైనార్టీ అధ్యక్షులుగా పని చేశారు. ఎన్‌సీపీ మహారాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కూడా.మహారాష్ట్రకు చెందిన ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ప్రముఖ నేత కావడంతో సయ్యద్ అబ్దుల్ ఖదీర్ మౌలానా చేరిక ప్రాధాన్యత సంతరించుకుంది. మౌలానాకు ఔరంగాబాద్ జిల్లా ప్రాంతాల్లో రాజకీయ పట్టు ఉండటంతో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మేలు చేకూరే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. మహారాష్ట్రకు చెందిన బీఆర్ఎస్ నేతలు, రైతు నాయకుడు మాజీ ఎమ్మెల్యే శంకర్ అన్నా ధోంగే, వైజాపూర్ విధానసభ నియోజకవర్గ నాయకుడు అభయ్ పాటిల్, చిక్కగాంకర్ సాహెబ్, దళిత యువజన నాయకుడు ఏవీన్ష్ వస్మత్, ప్రహ్లాద్ రాఖోండే సాహెబ్, గోరఖ్ పాటిల్, శ్యామ్ కదమ్, గోవింద్ ధెంబారే, దేవానంద్ పాటిల్, తుకారాం సాల్వే, చంద్రవిలాస్ తొంబరే పాటిల్, గజానన్ కదమ్, సంతోష్ పాటిల్, యువనేత ప్రవీణ్ జెతెవాడ్ తదితరులు కూడా నేడు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు.

దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని సీఎం కేసీఆర్ వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన అమరత్వం అందించిన చైతన్య స్ఫూర్తి.. మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని సీఎం అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం పార్లమెంటరీ పంథాలో సాగిన శాంతియుత పోరాటంలో సబ్బండ వర్గాలు తమ వంతుగా ఉద్యమించాయని, తమ ఆకాంక్షలను చాటడంలో దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ఇమిడి వున్నదని వెల్లడించారు. అమరవీరుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం శ్రమిస్తున్నదని తెలిపారు.బీసీ కుల వృత్తులను పరిరక్షిస్తూ వారిని ప్రగతి పథంలో నడిపేందుకు వారికి అన్ని విధాలా సాయం అందిస్తున్నదన్నదని చెప్పారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయన్నారు. కుల వృత్తిదారులైన గొల్ల కుర్మల అభివృద్ధికోసం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం.. వారి ఆర్థిక స్వావలంబనకు దోహదం చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికభాగం లబ్ధిదారులు బీసీ బిడ్డలే కావడం గొప్ప విషయమని సీఎం అన్నారు. ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలు, ఆసరా ఫించన్లు, రైతుబంధు సహా అనేక పథకాలు బీసీల ఆత్మగౌరవాన్ని, ఆర్థిక గౌరవాన్ని పెంపొందించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో తెలంగాణలో నేడు బీసీల స్థితిగతులు గుణాత్మకంగా పురోగమించాయని, వారి ప్రగతి సామాజిక ప్రగతికి బాటలు వేసిందన్నారు. నేడు దేశ ఆర్థిక వ్యవస్థకే వెన్నుదన్నునందించే రీతిలో తెలంగాణ సబ్బండ కులాలు ముందంజలో ఉన్నాయని సీఎం కేసీఆర్ వెల్లడించారు.

నాటి సాయుధపోరాట కాలం నుంచి నేటి మలి దశ తెలంగాణ ఉద్యమకాలం దాకా దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనలో ముందుకు సాగుతున్నామని సీఎం అన్నారు. అమరుల సంస్మరణార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అమర జ్యోతి త్వరలోప్రారంభం కానున్నదని చెప్పారు. దొడ్డి కొమురయ్య త్యాగానికి గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ వారికి ఘన నివాళులర్పిస్తున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు.

పదో తరగతి ప్రశ్నాపత్రాల లీక్ ఘటనలో నలుగురి సస్పెండ్

వికారాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వికారాబాద్ జిల్లాలో పదో తరగతి ప్రశ్నాపత్రంబయటకు వచ్చిన ఘటనపై విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.

ఈ క్రమంలో ప్రశ్నాపత్రాన్ని బయటకు పంపిన ఉపాధ్యాయుడు బందప్ప, మరో ఇన్విజిలేటర్ సమ్మప్ప, చీఫ్ సూపరింటెండెంట్ శివకుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ గోపాల్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డిమాట్లాడుతూ.. ఇవాళ ఉదయం తెలుగు పరీక్ష(ప్రారంభమైన ఏడు నిమిషాల్లోనే ప్రశ్నాపత్రం బయటకు వచ్చింది. తాండూరు(లోని ప్రభుత్వ పాఠశాల-1 నుంచి బయటకు వచ్చినట్లు నిర్ధారించామని తెలిపారు. ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు బందెప్ప వాట్సాప్ నుంచి ప్రశ్నాపత్రం బయటకు వచ్చినట్లు నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఆ ప్రశ్నాపత్రాన్ని ఓ ప్రయివేటు పాఠశాలలో పని చేస్తున్న టీచర్‌కు బందెప్ప పంపినట్లు పోలీసులు నిర్ధారించినట్లు పేర్కొన్నారు.

పదో తరగతి పరీక్షలు తొలి రోజు ప్రశాంతం

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా ముగిశాయి. ఇవాళ ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 13వ తేదీ దాకా కొనసాగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

పది పరీక్షలకు తెలంగాణవ్యాప్తంగా 2,652 సెంటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను గంట ముందే సెంటర్‌లోకి పంపారు. 4,94,620 మంది విద్యార్థుల్లో అమ్మాయిలు 2,44,873 మంది, అబ్బాయిలు 2,49,747 మంది పరీక్షలు రాస్తున్నారు. ఎగ్జామ్స్ తీరును పరిశీలించేందుకు 144 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను అందుబాటులో ఉంచారు.

దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కూల్ రూఫ్ పాలసీ: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కూల్ రూఫ్ పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇది భవిష్యత్ తరాలకు ఉపయోగపడే కార్యక్రమమని చెప్పారు. మొదట తమ ఇంటిపై కూల్ రూఫ్ విధానం అమలుచేశామన్నారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని సీడీఎంఏ ఆఫీస్‌లో భవన యజమానులు ఎండవేడిమిని తగ్గించుకొనేందుకు సహజ విధానాలు పాటించేలా రూపొందించిన తెలంగాణ కూల్‌రూఫ్ పాలసీ 2023-28ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశం మొత్తంలోనే హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు దేశంలో ఎక్కడా లేవని స్పష్టం చేశారు. టీఎస్ బీపాస్‌తో దేశంలో ఎక్కడాలేని విధంగా భవన నిర్మాణ అనుమతులు ఇస్తున్నామని వెల్లడించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా 240 కోట్ల మొక్కలు నాటి సంరక్షిస్తున్నామని చెప్పారు.ఈ ఏడాది హైదరాబాద్‌లో 5 చదరపు కిలోమీటర్ల కూల్ రూఫ్ అమలు చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లన్నిటిపై కూల్ రూఫ్ అమలు చేస్తామన్నారు. 2030 నాటికి రాష్ట్రంలో 200 చదరపు కిలోమీటర్ల కూల్ రూఫ్ టాప్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 600 చదరపు గజాలు, అంతకంటే ఎక్కువ స్థలంలో కట్టే భవనాలకు కూల్ రూఫ్ ఏర్పాటును తప్పనిసరి చేస్తామని వెల్లడించారు. కూల్‌రూఫ్ వల్ల మీటరుకు రూ.300 మాత్రమే ఖర్చవుతుందని చెప్పారు. కూల్‌రూఫ్ పెయింట్ వేయడం వల్ల కరెంటు చార్జీలు ఆదా అవుతాయని చెప్పారు. ఇప్పటికే కట్టిన భవనాలపై కూడా కూల్‌రూఫ్ విధానం అమలుచేయొచ్చని వెల్లడించారు. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో కూల్‌రూఫ్‌ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని, అనుసరించేవారికి ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడించారు. పాలసీలు, చట్టం చేయడం చాలా సులువని, కానీ వాటిని అమలు చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని అన్నారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరగాలనేది సీఎం కేసీఆర్ ఆశయమని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్‌కు హైదరాబాద్‌లో రెండు ప్లాంట్‌లు ఏర్పాటుచేశామని మంత్రి కేటీఆర్ అన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్ బలం.. కష్టపడి పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 3:కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం కొత్తపేట గ్రామ శివారులో సోమవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇస్తామని ప్రధాని మోదీ ప్రకటించి.. ఆ హామీని విస్మరించారన్నారు. బీజేపీ నాయకులు దేవుళ్ల పేరిట రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ సర్కార్ ఏం చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత కూలీలు, భూముల రేట్లు పెరిగాయన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటానన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంలో హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు

-నియోజకవర్గం దాటలేని స్థితిలో జిల్లా అధ్యక్షుడు
-ఆ ఇద్దరూ టీడీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చినవారే

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); గతేడాది జనవరిలో పార్టీ జిల్లా అధ్యక్షులను సీఎం కేసీఆర్ ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు బాధ్యతలు అప్పగించారు. పేరుకు అధ్యక్షుడే అయినా సొంత నియోజకవర్గం దాటి ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు చాలా అరుదు. గతంలో నియోజకవర్గాలు, డివిజన్ల వారీగా పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించాలని అగ్రనేతలు ఆదేశించినా.. రెండు, మూడు నియోజకవర్గాల్లో మినహా చెప్పుకోదగ్గ స్థాయిలో మీటింగ్‌లు జరగలేదు. ఇతర నియోజకవర్గాల్లో జరిగిన సమావేశాల్లోనూ అధ్యక్షుడి హోదాలో ఆయన పెద్దగా హాజరైన పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో అసలు జిల్లా అధ్యక్షుడు ఉన్నట్టా లేనట్టా అని పార్టీ శ్రేణులు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.జిల్లా స్థాయిలో పార్టీ వ్యవహారాలకు సంబంధించి సమన్వయం, దిశానిర్దేశం చేసే బాధ్యత అధ్యక్షుడిది. కానీ హైదరాబాద్‌లో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు పార్టీ వ్యవహారాల్లోనూ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. పార్టీ సమావేశాలు, బహిరంగసభలకు జన సమీకరణ, ఆందోళన కార్యక్రమాల సమాచారాన్ని పార్టీ శ్రేణులకు మంత్రి పంపుతున్నారు. అదే సమయంలో కొందరికి మాగంటి కార్యాలయం నుంచి సందేశాలు వెళ్తుండడంతో పార్టీ శ్రేణులు గందరగోళంలో పడుతున్నాయి.

ఆ ఇద్దరి మధ్య ఏముంది?

తలసాని, మాగంటి ఇద్దరూ టీడీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చినవారే. టీడీపీలో ఉన్నప్పుడు సైతం ఇద్దరి మధ్య అంత సఖ్యత ఉండేది కాదు. బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం పార్టీ కార్యక్రమాల్లో కలిసి పాల్గొంటున్నారు. అధిష్ఠానం ఆదేశాలతో ఐక్యత ప్రదర్శిస్తున్నారా లేక పాత విషయాలను మరచిపోలేకపోతున్నారా అంటే సమాధానం చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం జిల్లాలోని బీఆర్ఎస్‌లో మెజార్టీ టీడీపీ నాయకులు, కార్యకర్తలే ఉన్నారు. మునుపటి నుంచి వారితో సంబంధాలు ఉన్నందునే మాగంటికి కేసీఆర్ అధ్యక్ష పదవి ఇచ్చారని చెబుతారు. అయితే పార్టీ కార్యక్రమాలను మంత్రి తలసాని హైజాక్ చేస్తుండడంతో గోపీనాథ్ మిన్నకుంటున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు కూడా మంత్రితో పనులుంటాయన్న ఉద్దేశంతో తలసానితో సత్సంబంధాలు కొనసాగించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

రైల్వే ప్రాజెక్టులపై ఇతర శాఖలతో సంప్రదింపులు..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:దేశంలో రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రైల్వే శాఖ మిగిలిన అన్ని శాఖలతో వేగవంతంగా సంప్రదింపులు జరుపుతోందని ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి బీజేపీ రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నలకు సోమవారం ఆయన జవాబులిచ్చారు. రైల్వే ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రాష్ట్రాల నుంచి భూసేకరణ జరగాలని, అందుకు అటవీశాఖ నుంచి క్లియరెన్సులు రావడం, రాష్ట్రాల వాటాధనం వెంటనే జమ కావడం, వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, స్థానిక శాంతి భద్రతల పరిస్థితులు, ఇలా అనేక అంశాలు ఉంటాయని కేంద్రమంత్రి చెప్పారు.

వీటన్నిటి కోసం రైల్వే శాఖలో గతిశక్తి డైరెక్టరేట్ నియామకంతో పాటు ప్రయారిటీ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రాలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో మాట్లాడటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైల్వే ప్రాజెక్టులు జోనల్, డివిజన్ వారీగా మంజూరవుతాయన్న ఆయన, వాటిలో కొన్నిసార్లు రాష్ట్రాల సరిహద్దులు కూడా మారుతుంటాయని స్పష్టం చేశారు.

మనోరాబాద్ - కొత్తపల్లి, భద్రాచలం -కొవ్వూరు, అక్కన్నపేట - మెదక్, భద్రాచలం - సత్తుపల్లి, హైదరాబాద్ ఎంఎంటీఎస్ ఫేస్ 2 వంటి ఈ ఐదు ప్రాజెక్టులకుగాను రూ.7,350 కోట్లు అంచనా వేయగా, రూ.2,588 కోట్లు ఇప్పటికే ప్రాజెక్టుల మీద ఖర్చు చేసినట్టు ఆయన తెలిపారు.

రూ.1,279 కోట్లు తెలంగాణ ప్రభుత్వం తన వాటా కింద జమ చేసిందని, ఇంకా రూ.986 కోట్లు తెలంగాణ ప్రభుత్వం తన వాటా కింద జమ చేయాల్సి ఉందని వెల్లడించారు.

రైల్వే ప్రాజెక్టుల కోసం తెలంగాణలో 2095 హెక్టార్ల రెవెన్యూ భూమి, 56 హెక్టార్ల ఫారెస్ట్ భూమి అవసరమవగా ఇప్పటివరకు తెలంగాణ సర్కారు 1918 హెక్టార్ల రెవెన్యూ భూమిని, 41 హెక్టార్ల ఫారెస్ట్ భూమిని సేకరించిందని, ఇంకా 41 హెక్టార్ల

పుట్టిన ఊరును జీవితాంతం మరువను.. ఎక్కడికెల్లినా పైడిపల్లి బిడ్డనే : మంత్రి గంగుల కమలాకర్

జగిత్యాల, ఏప్రిల్ 3: ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకునేనని, పుట్టిన ఊరును జీవితాంతం మరువలేనని, ఎక్కడికెల్లినా తాను పైడిపల్లి బిడ్డనే అని చెప్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా, వెల్గటూరు మండలం పైడిపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు తన తండ్రి గంగుల మల్లయ్య నెలమాసిక కార్యక్రమంలో సహచర మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి పాల్గొన్నారు. రూ. 12 కోట్లతో పైడిపల్లి-చెగ్యామ్ రూ. 1.40 కోట్లతో పైడిపల్లి - పడకల్ రోడ్డు నిర్మాణాలకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ నడిబొడ్డున బాబాసాహెబ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు మంత్రులు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తలాపున గలగలా గోదారి పోతున్నా నాడు మన బాయిలు ఎండిపోయి, చెరువులు నిండక పంటలు ఎండిపోయేవని, అరిగోస పడి పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర రాకపోయేదని వాపోయారు. అరిగోస పడుతున్న తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించారని, ఆ తర్వాత తెలంగాణ దేశానికే మార్గదర్శనం అయ్యేలా పరిపాలిస్తున్నారన్నారు. మేడిగడ్డ తలాపున గోదారిని కాలడ్డం పెట్టి ఆపినట్టు కాళేశ్వరం ద్వారా నీటిని మళ్లించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసారన్నారు. గతంలో ధాన్యం అమ్ముకుందామంటే క్యాష్ కటింగ్ ఉండేదని, దళారుల దందాలుండేవని, దీంతో అప్పులకు మిత్తీలు పెరిగి పొలాలు అమ్ముకునే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ నేడు గిట్టుబాటు ధరతో చివరి గింజ వరకూ కొంటున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని స్పష్టం చేశారు.

రైతులు ఎఫ్ఏక్యూతో తెచ్చిన ధాన్యంలో గింజ కూడా తరుగు పెట్టకూడదని, అక్కడే ఉన్నకలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఆదేశాలను సైతం జారీ చేశారు మంత్రి గంగుల. ఒకనాడు కూతురు పెళ్లికోసం పుట్టింట్లో చేయిచాచినా, అన్నదమ్ముళ్లను అడిగినా రూపాయి పుట్టలేదని, నేడు కేసీఆర్ స్వయానా మేనమామలా కళ్యాణలక్ష్మీ అందిస్తున్నారన్నారు మంత్రి. తెలంగాణ రాష్ట్రం వచ్చినందునే, కేసీఆర్ ముఖ్యమంత్రి అయినందునే కాళేశ్వరం జలాలు, కళ్యాణలక్ష్మీ, 24 గంటల ఉచిత కరెంటు, పుష్కలమైన సాగునీరు వచ్చాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్‌కు మరింత బలం అందించాలన్నారు. ఢిల్లీలో పరిపాలిస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీల పరిపాలన ఎంత దారుణంగా ఉందో చూస్తున్నామని, తెలంగాణపై ప్రేమలేని ఆ పార్టీల మాటల్ని నమ్మి మోసపోయామంటే తెలంగాణ మళ్లీ పాత స్థితిలోకి వెళ్లి గుడ్డిదీపంలా మారుతుందని, వారిని దరిచేరనీయొద్దన్నారు గంగుల కమలాకర్.

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు తెలంగాణ పల్లెలను అభివృద్ధి చేస్తున్నారని కమలాకర్ పేర్కొన్నారు. పైడిపల్లి గ్రామస్థులకు అనువుగా ఉండే విధంగా అన్ని కులాలవారు ఉచితంగా ఫంక్షన్లు నిర్వహించుకునే విధంగా మల్టిపర్పస్ పంక్షన్ హాల్ నిర్మాణానికి తమ కుటుంబం తరుపున భూమిని ఇస్తామన్నారు. దానిని నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని సభాముఖంగా మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావును కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కొప్పుల ఈశ్వర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధు, కలెక్టర్ యాస్మిన్ బాష, ఎస్పీ భాస్కర్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పైడిపల్లి గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేటి కందం- నేటికి అందం



(ఏప్రిల్ 4 గనులపై అవగాహనాదానం...)

-రాధశ్రీ
సెల్:9494481210

అమృత్‌పాల్ సింగ్ రూపంలో బింద్రేన్‌వాలే 2.0 రానున్నాడా..!

అమృత్‌సర్ జిల్లాలోని జల్లూపూర్ ఖేర్ గ్రామంలో 17 జనవరి 1993న జన్మించిన అమృత్‌పాల్ సింగ్ ఉనికి 2020లో ఢిల్లీ నగర శివారులో జరిగిన సుదీర్ఘ రైతు పోరాటంలో వినిపించడం, నేడు 'బింద్రేన్‌వాలే – 2.0' అంటూ దేశమంతా చర్చించుకునే స్థాయికి చేరుకోవడం చూస్తున్నాం. సీనియర్ సెకండరీ విద్య అభ్యసించిన అనంతరం దుబాయ్‌కి మారిన దశాబ్దం తరువాత అమృత్‌పాల్ తిరిగి సెప్టెంబర్ 2022న ఇండియాకు తిరిగి వచ్చి ఖలిస్తానీ దేశం కోసం వేర్పాటువాద ఉగ్రవాదిగా పేరు తెచ్చుకున్నారు. గతంలో జర్నేయిల్ సింగ్ బింద్రన్ వాలే (02 జూన్ 1947 – 06 జూన్ 1984) ఖలిస్థాన్ ఉద్యమ నేతగా స్వతంత్ర సిక్కు దేశం కోసం తీవ్రవాదిగా మారి 37వ ఏటనే 'ఆపరేషన్ బ్లూ స్టార్'లో చనిపోయారని మనకు తెలుసు. దుబాయిలో రవాణారంగ కంపెనీ వ్యాపారం చేస్తున్న కుటుంబం నుంచి వచ్చిన 30-ఏండ్ల అమృత్‌పాల్ సింగ్ ఆగష్టు 2022లో తిరిగి ఇండియాకు వచ్చారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఖలిస్థాన్ ఉద్యమకారుడిగా ప్రచారం అవుతున్న అమృత్‌పాల్ సింగ్ స్వయం ప్రకటిత 'వారిస్ పంజాబ్ ది(పంజాబ్ వారసులు)' అనబడే సంస్థకు (వ్యవస్థాపకుడు దీప్ సిద్ధూతో ఎలాంటి సంబంధం లేని అమృత్‌పాల్ సింగ్) నాయకత్వం వహిస్తున్నాడు. దీప్ సిద్ధూ రోడ్డు ప్రయాణంలో మరణించలేదని, పోలీసులే ఆయనను హత్య చేశారని ప్రచారం చేస్తూ పంజాబీ యువతలో ఆవేశం పుట్టిస్తున్న అమృత్‌పాల్ సింగ్ చుట్టు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేర చరిత్ర కలిగి ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అనేక సందర్భాల్లో పంజాబీలను తన ఖలిస్థాన్ ఉద్యమ ఉపన్యాసాలతో యువత మనసుల్లో ఉద్యమ జ్వాలలు రగిలిస్తున్నాడు.

బింద్రన్ వాలే 2.0గా అమృత్‌పాల్ సింగ్ అవతరణ:

ఖలిస్థాన్ అనేది సాధారణ పదం కాదని, పంజాబీల ప్రత్యేక గుర్తింపు అని వేర్పాటువాద భావనలు వ్యాప్తి చేస్తూ మరో 'బింద్రేన్ వాలే – 2.0'ను తలపిస్తున్నాడు. ఝూట్ వర్గానికి చెందిన ఇరువురు బింద్రేన్‌వాలే, అమృత్‌పాల్ సింగ్‌లు తమ రూపు, ఎత్తు, శరీర సౌష్టవంలో పోలికలను కలిగి ఉన్నారు. బ్రిందేన్‌వాలా సిక్కుల గురుబోధకుడు, 'దందామీ తక్సల్' సంస్థ నాయకుడిగా భావించబడుతూ, ఎల్లవేళలా సాయుధ రక్షకుల నడుమ కదిలేవారు. బ్రిందేన్‌వాలే వ్యక్తిత్వానికి భిన్నంగా 12వ తరగతి వరకు మాత్రమే చదివిన అమృత్‌పాల్ సింగ్ నేడు బింద్రేల్‌వాలే వారసుడిగా పంజాబీ యువతచే కీర్తించబడుతున్నాడు. అమృత్‌పాల్ నేరుగా హింసాత్మక కార్యక్రమాలు నిర్వహించనప్పటికీ, తన ఉద్యమ స్వరంతో పంజాబీ అనుచరగణం, సహచరుల్లో హింసాగ్ని రేకెత్తిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించుటలో సఫలం అవుతున్నారు.

పోలీస్ స్టేషన్‌పై ఆయుధాలతో దాడి:

17 ఫిబ్రవరి 2023లో ఒకప్పటి తన సహచరుడైన వీరిందర్ సింగ్ పంజాబీ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తూ అమృత్‌పాల్ సింగ్‌తో పాటు అతని ఆరుగురు సహచరులు తనను కిడ్నాప్ చేసి, హింసించారని పేర్కొన్నారు. ఈ పిర్యాదుకు స్పందించిన పంజాబీ పోలీసులు యఫ్ఐఆర్ నమోదు చేసి లవ్‌ప్రీత్ సింగ్‌ను 23 ఫిబ్రవరిన అరెస్టు చేశారు. అరెస్టు చేసిన కొన్ని గంటల్లోనే అమృత్‌పాల్ సింగ్ సహచరులు, అభిమానులు వేల సంఖ్యలో ఆయుధాలు (గన్స్, కత్తులు) ధరించి, గురు గ్రంత్ సాహిబ్ మత గ్రంధాన్ని చేతబట్టి అజ్నాలా పోలీసు స్టేషన్‌పై దాడి చేయడం, బారికేడ్లను ఛేదించడం, పర్నీచర్‌ను ధ్వంసం చేయడం, పోలీసులను గాయపరవడం చూస్తుండగానే జరిగి పోయింది. ఉద్యమం అనంతరం పోలీసులు తూఫాన్ అనడే లవ్‌ప్రీత్ సింగ్‌ను విడుదల చేయడానికి అంగీకరించడం కూడా చూసాం. తదనంతరం అమృత్‌పాల్ సింగ్‌ను అరెస్టు చేయడానికి పోలీసులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగడం, పంజాబ్‌లో ఇంటర్నెట్ సేవలను కూడా కొన్ని రోజులు ఆపి వేయడం జరిగింది. గత రెండు వారాలుగా (18 మార్చి 2023 నుంచి) అమృత్‌పాల్‌ను పట్టుకోవడానికి భారీ పంజాబీ పోలీసు యంత్రాంగం అన్ని విధాలుగా శోధనలు చేస్తున్నారని తెలుస్తున్నది.

పాకిస్థానీ 'ఐయస్ఐ'తో సంబంధం:

సిక్కిజమ్‌లోని బోధనలు తన ఉపన్యాసాల్లో వినియోగించనప్పటికీ సిక్కు గురువులు 'స్వతంత్ర పంజాబీ భూమి' కోసం చేసిన పోరాటాలు మరువలేనివని అమృత్‌పాల్ సింగ్ తన ప్రసంగాల్లో ఉద్రేకంగా యువతను ఉగ్రూతలూగించే వారు. తమకు భారత్ నుంచి ఆజాద్ కావాలని తరతరాలుగా కొందరు వేర్పాటువాదులు పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారు. అమృత్‌పాల్ సింగ్ చేపట్టిన ఉద్యమాలకు పాకిస్థానీ వేర్పాటువాదులు, ఐయస్ఐ కూడా ఖలిస్థానీ ఉద్యమకారులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అమృత్‌పాల్ సింగ్ ఉద్యమ ప్రసంగాలు నేటి డిజిటల్ యుగంలో పలు సామాజిక మాధ్యమాల్లో క్షణాల్లో వైరల్ కావడం కూడా తన పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తున్నది. తాను పంజాబీ, సిక్కు వర్గానికి చెందిన వాడినని, ఇండియా నుంచి వేర్పాటును కోరుకుంటున్నామని ప్రత్యక్షంగా చెప్పుకునే అమృత్‌పాల్ సింగ్ కదలికలు రాబోయే రోజుల్లో మరో ఖలిస్థాన్ ఉద్యమానికి ఆజ్యం పోయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

గత కొన్ని రోజులుగా తప్పించుకొని తిరుగుతున్న అమృత్‌పాల్ సింగ్‌ను అరెస్ట్ చేయడానికి ప్రభుత్వం 19,000 పోలీసు బలగాలను ((ఆర్ఏయఫ్, ఆర్ఏడబ్ల్యూ, యన్ఐఏ, ఐబీ లాంటి విభాగాల) వినియోగిస్తూ వేటను కొనసాగిస్తున్నారు. పోలీసులకు సరెండర్ కావడానికి అమృత్‌పాల్ సింగ్ మూడు శరతులు (అరెస్టుకు బదులు సరెండర్ అయినట్లు, పంజాబీ జైలులో ఉంచడం, జైల్ లేదా పోలీస్ కస్టడీలో హింసాత్మకంగా వేదించకూడదని) పెడుతున్నట్లు కూడా తెలుస్తున్నది. నేడు మరో బింద్రన్‌వాలే ఎదగకూడదని, దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లకూడదని, ప్రత్యేక ఖలిస్థాన్ పేరున పంజాబ్ దేశం ఏర్పడడం అసాధ్యమని దేశ పౌరులు కోరుకుంటున్నారు. ఉగ్రవాద దారులు హింసను మాత్రమే పోషిస్తాయని, దేశం ముక్కలు కావడం హిందూస్థాన్‌కు సమ్మతంకాదని నమ్ముదాం, ఆవేశం అనర్థదాయకమని తలుస్తూ, శాంతియుతంగా సంయమనంతో సరైన మార్గాల్లో సాధ్యమయ్యే కోర్కెలను తీర్చుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ...!

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి,ఏప్రిల్ 03 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని,అందరూ వారి స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు.

దొడ్డి కొమరయ్య జయంతినిని పురస్కరించుకుని కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ పక్కన గల (సండే మార్కెట్లో) దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోకలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య 96వ జయంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆర్.డి.ఓ.నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపడం సంతోషకరమన్నారు.

కార్పోరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మహనీయులను, పోరాట యోదులను స్మరించుకునే విధంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా జరుపడానికి జీ ఓ జారీ చేసిన సి ఎంకు,మంత్రి హరీష్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

బీరయ్య యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాలు,ఆదర్శాలకు అనుగుణంగా, వారి స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య జయంతులను అధికారికంగా నిర్వహి స్తున్నందుకు సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్, కురుమ సంఘం నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు ,అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, ఏప్రిల్ 03 (నేటి నిజం ప్రతినిధి) సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల నిర్వహణ సరళిని కలెక్టర్ పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కరుణా హై స్కూల్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు.

విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలోఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆయా గదులలో తిరుగుతూ, పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.

విద్యార్థుల హాజరును కలెక్టర్ ఆరా తీశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్ల కు తావివ్వరాదని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు.

పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండటంపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ విజయకుమార్, చీఫ్ సూపర్డెంట్లు, తదితరులు ఉన్నారు.

పశ్చిమ బెంగాల్ సిలిగురిలో జరిగిన పర్యాటక రంగంపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:పర్యాటక రంగంపై ఏర్పాటైన జీ-20 వర్కింగ్ గ్రూప్ 2వ సమావేశం ప్రారంభ కార్యక్రమం ఈరోజు పశ్చిమ బెంగాల్ సిలిగురిలో జరిగింది. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశం ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ.జి.కిషన్ రెడ్డి, మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ జాన్ బర్లా, డార్జిలింగ్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రాజు బిస్త పాల్గొన్నారు.

కేంద్ర సాంస్కృతిక, పర్యాటక , ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ.జి.కిషన్ రెడ్డి సమావేశానికి హాజరైన ప్రతినిధులకు అందమైన సిలిగురి పట్టణానికి స్వాగతం పలికారు. సిలిగురి వైవిధ్యం, సంస్కృతి, సంప్రదాయం , అందంతో అరుదైన కలయికను కలిగి ఉందని ఆయన అన్నారు. ఈశాన్య భారతదేశానికి సిలిగురి ముఖ ద్వారంగా గుర్తింపు పొందిందన్నారు. సిలిగురిలో ఉన్న వివిధ మఠాలు, దేవాలయాలు ఆధ్యాత్మికత శోభ అందిస్తాయని, వన్య ప్రాణులు,జాతీయ పార్కులు ప్రకృతి సౌందర్యం, క్యాంపింగ్, రాఫ్టింగ్ రూపంలో సాహసం వంటి అద్భుతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తామన్నారు. భారతదేశ వైవిధ్యం, సంస్కృతి రంగం,, సంప్రదాయం, ప్రకృతి అందాలకు సిలిగురి ప్రతి రూపంగా ఉంటుందన్నారు.

సమావేశంలో చర్చించే అంశాలు భారతదేశంలో పర్యాటక రంగం సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధాన నిర్ణయాన్ని తీసుకోవడానికి ఉపయోగపడతాయని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి గల అన్ని అవకాశాలను వినియోగించుకోవడానికి సమావేశంలో జరిగే చర్చలు దోహదపడతాయన్న నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేశారు. జీ-20 అధ్యక్ష హోదాలో అనేక విశిష్టతలు కలిగి ఉన్న తమ దేశాన్ని సందర్శించాలని ప్రపంచ దేశాలకు భారతదేశం స్వాగతం పలుకుతుంది అని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు. ప్రపంచ దృష్టి ఆకర్షించేలా ప్రజల సహకారంతో 'విజిట్ ఇండియా ఇయర్ 2023'ని నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్య వేడుకలు – భారతదేశం75 ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే నాటికి భారతదేశం పర్యాటక రంగం ఒక ట్రిలియన్ డాల్లర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించేలా చూసేందుకు ప్రణాళిక రూపొందించామని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు.

పర్యాటక మంత్రిత్వ శాఖ ముసాయిదా పర్యాటక విధానాన్ని రూపొందించిందని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో సమగ్ర సంపూర్ణ పర్యాటక రంగం అభివృద్ధికి జాతీయ పర్యాటక విధానం దోహదపడుతుందని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. పర్యాటక రంగ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి, 2030 నాటికి సుస్థిర అభివృద్ధి సాధించాలని భారతదేశం నిర్ణయించుకున్న లక్ష్య సాధనకు పర్యాటక విధానం ఉంటుందన్నారు. సమస్యలకు తావులేని ఆధునిక స్మార్ట్ పర్యాటకం భారతదేశంలో రూపొందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు.

పర్యాటక రంగంలో డిజిటల్ వినియోగం ఎక్కువ కావాలని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు. జీ-20 వర్కింగ్ గ్రూప్ కూడా ఈ అంశానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వివిధ రంగాల్లో పర్యాటక రంగం అభివృద్ధి సాధించేలా చూసేందుకు చర్యలు అమలు జరుగుతున్నాయన్నారు. తీరప్రాంత పర్యాటక రంగం, వన్యప్రాణి పర్యాటక రంగం, సాహస పర్యాటక రంగం, ఆధ్యాత్మిక పర్యాటక రంగం, పురావస్తు పర్యాటక రంగం, వివాహాలు లాంటి విభిన్న రంగాల్లో పర్యాటక రంగం అభివృద్ధి సాధించేలా చూసేందుకు ప్రణాళిక రూపొందించామని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు. దేశంలో సాహస పర్యాటక రంగం అభివృద్ధికి గల అన్ని అవకాశాలు వినియోగించుకుంటామని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా మైనారిటీలు ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, బలహీన వర్గాలతో సహా అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ జాన్ బర్లా అన్నారు.

దేశంలో పర్యాటక రంగంలో అగ్ర స్థానం సాధించేందుకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కృషి చేస్తుందని శ్రీ జాన్ బర్లా అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి గల అన్ని అవకాశాలు, భౌగోళిక పరంగా ఉన్న ప్రత్యేక పరిస్థితులు ఉపయోగించుకోవడం ద్వారా ప్రాధాన్యత కలిగిన పర్యాటక కేంద్రంగా, పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామన్నారు. సమగ్ర విధానంలో పర్యాటక రంగం అభివృద్ధి సాధించి, పెట్టుబడులు వచ్చేలా చూసి సంబంధిత చట్టాలు, నియమాలు మరియు నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు అమలు జరుగుతాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో పర్యాటక రంగం దోహదపడేలా చర్యలు అమలు చేస్తామన్నారు.

జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం 32 వివిధ అంశాలపై 59 నగరాల్లో 200 సమావేశాలు నిర్వహిస్తుందని శ్రీ అరవింద్ సింగ్ తెలిపారు. జీ-20 సభ్య దేశాల ప్రతినిధులకు భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని పరిచయం చేసే విధంగా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

సమావేశంలో పాల్గొన్న జె-20 సభ్య దేశాల ప్రతినిధులు (ట్రోయికా – ఇండోనేషియా, బ్రెజిల్‌తో సహా) భారతదేశం ప్రతిపాదించిన 5 ప్రాధాన్యతా అంశాలు, మొదటి సమావేశంలో ఆమోదించిన తీర్మానాలపై చర్చలు జరిపారు.

వర్కింగ్ గ్రూప్ సమావేశం వివిధ అంశాలపై చర్చలు, ప్రదర్శనల రూపంలో జరిగింది. భారతదేశం ప్రతిపాదించిన అన్ని అంశాలపై చర్చలు జరిగాయి.

టర్కీ, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా , ఇటలీ దేశాల ప్రతినిధులు గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, స్కిల్స్, టూరిజం ఓఓఇలు మరియు డెస్టినేషన్ మేనేజ్‌మెంట్‌పై ప్రదర్శన ఇచ్చారు. . ప్రతి ప్రదర్శన తర్వాత సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు,అంతర్జాతీయ సంస్థల మధ్య వివరణాత్మక చర్చ జరిగింది.

ఐదు ప్రాధాన్యతలను ఆమోదించిన జీ-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థలకు అధ్యక్ష హోదాలో భారతదేశం ధన్యవాదాలు తెలిపింది.

''టూరిజం ఇన్ మిషన్ మోడ్:అడ్వాంటేజ్ అడ్వెంచర్ టూరిజం" అనే అంశంపై ఈరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిదులు అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి వల్ల కలిగే ప్రయోజనాలు, ఎదురయ్యే సమస్యలు , సవాళ్లు ప్రస్తావించారు. భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా పోటీ అడ్వెంచర్ టూరిజం హబ్‌గా మార్చడానికి అమలు చేయాల్సిన చర్యలు చర్చకు వచ్చాయి. సాహస భద్రతపై మోడల్ చట్టం, గుర్తించిన గ్రామాలను సాహస గమ్యస్థానాలుగా అభివృద్ధి చేసే విధానంపై చర్చించారు.

కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక , ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదర్శనలు సందేశాత్మకంగా, ఆకర్షణీయంగా మరియు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అన్నారు. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు సాహస పర్యాటక అభివృద్ధికి దోహదపడతాయన్నారు.

సాహస పర్యాటక రంగం అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసిన ప్రాంతాలు, పథకాల వల్ల గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, మహిళలు,యువతకు ప్రయోజనం కలుగుతుందని శ్రీ జి.కిషన్ రెడ్డి అన్నారు.

సాహస కార్యకలాపాలు, క్రీడలకు ప్రపంచ మార్కెట్‌గా మారడానికి భారతదేశం సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన అన్నారు. సాహస పర్యాటక రంగం అభివృద్ధి కోసం జాతీయ వ్యూహాన్ని రూపొందించామని మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, భద్రతా ప్రమాణాలను కల్పించడం ద్వారా ప్రపంచంలో సాహస పర్యాటక దేశాలలో ఒకటిగా భారతదేశాన్ని ఉంచడమే లక్ష్యంగా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు.

అంతకుముందు రోజున హిమాలయన్ డ్రైవ్ కార్ 9 కార్ ర్యాలీని శ్రీ జి.కిషన్ రెడ్డి శ్రీ జాన్ బార్లా జెండా ఊపి ప్రారంభించారు.

జానపద కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో రెండో రోజు సభ ముగిసింది. ఈ సందర్భంగా ఆదివాసీ నృత్య ప్రదర్శన, చౌ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

అంతకు ముందు నిన్న సాయంత్రం, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక , ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, సమాచార ప్రసార శాఖ, పర్యాటక శాఖ కార్యదర్శి శ్రీ అరవింద్ సింగ్, ప్రతినిధులతో కలిసి మూన్‌లైట్ టీ ప్లకింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిసి బిల్లుకై పార్లమెంట్ వద్ద బీసీల భారీ ప్రదర్శన

-జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా

-భారీగా మోహరించిన పోలీసులు

-బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-కేంద్ర ప్రభుత్వం బీసీల బడ్జెటు 2 లక్షల కోట్లకు కేటాయించాలని డిమాండ్

న్యూ డిల్లీ ఏప్రిల్ 3 ;పార్లమెంట్ లో బిసి బిలు పెట్టాలని ,బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసి బర్జెట్ ను2 లక్షల కోట్లకు పెంచాలని, కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన బీసీ లు మహా ధర్నా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలనుండి వందలాది మంది వివిధ బిసి సంఘాలు, అనుబంద సంఘాలకు చెందినా నేటు కార్యకర్తలు హాజరైనార్టు.అంతకు ముందు పార్లమెంటు వద్ద ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున పొలిసు బలగాలను మొహరించారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆర్, కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ – పార్లమెంట్ ఎన్నికలలో బి సి లకు అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బి.సి లకు అన్యాయం చేసే పార్టీల బరతం పడతామని హెచ్చరించారు.అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇనస్తూ బిసిలను వాడుకుంటున్నారని విమర్శించారు. బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలని,త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలని డిమాండ్ చేసారు.అలాగే బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలని,బి.సి ల విద్య – ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేసారు.. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలని. హై కోర్టు – సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ/ఎస్టీ/బీసీ – రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలనిప్రైవేటు రంగం లో ఎస్సీ/ఎస్టీ/బీసీ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. ఈ మహా ధర్నాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,డిల్లీ ఇంచార్జ్ కర్రి వేనుమాదవ్, తెలంగాణా రాష్ట్ర కన్వినర్ లాల్ కృష్ణ, తెలంగాణా బిసి సంఘం అధ్యక్షులు సి.రాజేందర్, బిసి ఇక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య,నిరుద్యోగ జేఏసి చెర్మెన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణపు శ్రీనివాస్, నల్లగొంగ జిల్లా అధ్యక్షులు దుడుక లక్ష్మి నారాయణ, బిసి విద్యార్థి సంఘం తెలంగాణా అధ్యక్షులు అంజి, బిసి విద్యార్థి సంఘం తెలంగాణా వర్కింగ్ ప్రిసిడెంట్ బోల్కం వెంకట్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేముల రామ కృష్ణ, సందీప్ గౌడ్, హరీష్ యాదవ్, తిరుపతి, సైదులు, సతీష్, నాగరాజు, రామస్వామి, బోయిన్ వృద్వి, రామరాజు, రాజేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

నవనీత కృష్ణాలంకారంలో రామయ్య ముగ్ధమనోహర రూపం



తిరుపతి, ఏప్రిల్ 3:ఒంటిమిట్టలోని కోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం నవనీతకృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు.

గాంధీనగర్‌లో గనుల మంత్రిత్వ శాఖ ద్వారా జీ 20 ఎనర్జీ ట్రాన్సిషన్ వర్కింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:భారత్‌లో భారత అధ్యక్షతన ఈ ఏడాది జి20 సమావేశాలుజరుగుతున్నాయి. కొనసాగుతున్న జీ 20 క్రింద శక్తి పరివర్తన వర్కింగ్ గ్రూప్ చర్చలలో పాల్గొనే మంత్రిత్వ శాఖలలో గనుల మంత్రిత్వ శాఖ ఒకటి. ఈ టీ డబ్ల్యూ జీ యొక్క మొదటి సమావేశం ఫిబ్రవరి, 2023లో కర్ణాటకలోని బెంగళూరులో జరిగింది. రెండవ ఈ టీ డబ్ల్యూ జీ సమావేశం గుజరాత్ లోని గాంధీనగర్‌లో 2 ఏప్రిల్ 2023 నుండి 4వ తేదీ వరకు నిర్వహించబడుతుంది.

రాబోయే 2వ ఈ టీ డబ్ల్యూ జీ సమావేశంలో, గనుల కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ రేపు (03.04.2023) చైర్‌పర్సన్, సీ ఈ ఏ తో కలిసి "ఇంధన భద్రత మరియు వైవిధ్యమైన సరఫరా వ్యవస్థ" సమస్యపై జరిగే సెషన్‌కు అధ్యక్షత వహిస్తారు. ఈ సెషన్‌లో గనుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఈ అంశంపై ప్రజెంటేషన్ కూడా చేస్తారు. 1వ ఈటీడబ్ల్యూజీ సందర్భంగా జరిగిన చర్చలలో సభ్యులు ఈ సమస్యపై వ్యక్తం చేసిన అభిప్రాయాల పై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. 2వ ఈటీడబ్ల్యూజీ సందర్భంగా జరిగే చర్చలు ఈ అంశంపై భారత అధ్యక్షత జరిగే జీ 20 లో ఈ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత తీర్మానాలకు విస్తృత ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తాయి.

ఈ 2వ ఈటీడబ్ల్యూజీ సందర్భంగా, మైన్స్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి "అంతర్జాతీయ సహకారం ద్వారా క్లిష్టమైన ఖనిజాల సరఫరా వ్యవస్థ లో లోపాలను పరిష్కరించడం'' అనే అంశంపై అధ్యయన నివేదికను కూడా విడుదల చేస్తారు. ఈ సమస్యపై మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఒక సమగ్ర అవగాహన జీ కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో గనుల మంత్రిత్వ శాఖ ద్వారా ఈ అధ్యయనం ప్రారంభించబడింది.

మరింత చర్చకు మరియు సమస్యపై బహుళ పక్షాల నుండి సూచనలను పొందేందుకు ఒక సైడ్ ఈవెంట్ ఉంటుంది. సైడ్ ఈవెంట్ 03.04.2023న 14:00 నుండి 16:30 గంటలకు షెడ్యూల్ చేయబడింది. . ఈ సైడ్ ఈవెంట్‌ను గనుల మంత్రిత్వ శాఖ నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖతో కలిసి ఏ డీ బీ మరియు సీ ఈ ఈ డబ్ల్యూ నాలెడ్జ్ పార్ట్‌నర్స్ గా వారి సహాయంతో నిర్వహిస్తోంది. సైడ్ ఈవెంట్ యొక్క అంశం ఏమిటంటే, "శక్తి పరివర్తనను ముందుకు తీసుకెళ్లడానికి పునరుత్పాదక మరియు క్లిష్టమైన ఖనిజాల సరఫరా వ్యవస్థల వికేంద్రీకరణ ను బహులీకరణను పెంచడం".

ఈ సైడ్ ఈవెంట్‌లో రెండు ప్యానెల్ చర్చలు కూడా జరుగుతాయి. మొదటి ప్యానెల్ "పునరుత్పాదక ఇంధన సరఫరా వ్యవస్థల భద్రత లభ్యత" అనే అంశంపై చర్చిస్తుంది మరియు రెండవ ప్యానెల్ "ఉత్పత్తిని పెంచడం మరియు సర్క్యులారిటీ ద్వారా ఖనిజాల విలువ వ్యవస్థను బలోపేతం చేయడం" అనే అంశంపై చర్చిస్తుంది.

గాంధీనగర్‌లో రెండవ జీ20 ఎనర్జీ ట్రాన్సిషన్స్ వర్కింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:గాంధీనగర్ జీ20 అధ్యక్షతన రెండవ ఎనర్జీ ట్రాన్సిషన్స్ వర్కింగ్ గ్రూవ్ (ఇటీడబ్ల్యూజీ) సమావేశం ఆదివారం ప్రారంభమైంది. కేంద్ర ఆయుష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజ్పారా మహేంద్రభాయ్ కాలూభాయ్ తన ప్రారంభోపన్యాసంలో, గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు ,ఇంధన భద్రతకు తక్షణ ,అత్యవసర పరిష్కారాలను కనుగొనడానికి భారతదేశ జి 20 ప్రెసిడెన్సీ నిబద్ధతను ఉద్ఘాటించారు. క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించడానికి ,తక్కువ ఖర్చుతో నమ్మదగినదిగా మార్చడానికి సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానాల పరిశోధన, అభివృద్ధి అవసరాన్ని మంత్రి ప్రముఖంగా వివరించారు.

జీ20 సభ్య దేశాలు, ప్రత్యేక ఆహ్వానిత దేశాలు, ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ(ఐ ఇఏ), యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కమిషన్ ఫర్ ది ఆసియా అండ్ పసిఫిక్ (యుఎన్ఇఎస్ సిఏపి), యూరోపియన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఆసియాన్ అండ్ ఈస్ట్ ఆసియా (ఇఆర్ఐఏ), ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్ పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్), ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఐఎస్ఏ) వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి 100 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన 'లైఫ్ స్టైల్ ఫర్ ది ఎన్విరాన్ మెంట్ క్యాంపెయిన్' ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి ప్రస్తావించారు. వనరులను విచక్షణతో, ఉద్దేశపూర్వకంగా వినియోగించుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సంరక్షించడం దిశగా అంతర్జాతీయ ప్రజా ఉద్యమంగా దీనిని నిర్మించాలని ఆయన వ్యక్తులు, సమాజాలను కోరారు.

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అలోక్ కుమార్ మాట్లాడుతూ, జి 20 సభ్యదేశాల మధ్య సమానమైన, భాగస్వామ్య ,సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి సమిష్టి చర్య తప్పనిసరి అని స్పష్టం చేశారు. క్లీన్ ఎనర్జీ మార్పు సాధించడానికి సభ్య దేశాలు సహకరించాలని, నమ్మకం భావనను పెంపొందించుకోవాలని ఆయన కోరారు.

గ్రీన్ హైడ్రోజన్ మిషన్, ఎనర్జీ ట్రాన్సిషన్, ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులు, రెన్యూవబుల్ ఎనర్జీ ఎవాక్యుయేషన్, గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్, పీఎం-ప్రాణం, గోబర్ధన్ స్కీమ్, భారతీయ ప్రకృతిక్ ఖేతి బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్స్, మిష్టీ, అమృత్ ధరోహర్, కోస్టల్ షిప్పింగ్, వెహికల్ రీప్లేస్మెంట్ వంటి కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రధాన పథకాలను ఆయన వివరించారు.

సాంకేతిక అంతరాలను పరిష్కరించడం ద్వారా ఇంధన మార్పు కోసం తక్కువ ఖర్చుతో కూడిన ఫైనాన్సింగ్, ఇంధన భద్రత, వైవిధ్యమైన సరఫరా గొలుసులు, ఇంధన సామర్థ్యం, పారిశ్రామిక తక్కువ కార్బన్ పరివర్తనలు ,బాధ్యతాయుతమైన వినియోగం, భవిష్యత్తు కోసం ఇంధనాలు, స్వచ్ఛమైన ఇంధనం, న్యాయమైన, సరసమైన ,సమ్మిళిత ఇంధన మార్పు సార్వత్రిక ప్రాప్యతతో సహా ఆరు ప్రాధాన్యతా రంగాల పై ఈ సమావేశం దృష్టి సారించింది.

ఈ సమావేశాలలో భాగంగా గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్ -ఎనేబుల్ నెట్ జీరో పాత్ వేస్ అనే అంశంపై సదస్సు సెమినార్ నిర్వహించారు. రెండవ ఇ టి డబ్ల్యూ జి సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు గాంధీనగర్ లోని గిఫ్ట్ సిటీని సందర్శించారు.

క్లీన్ ఎనర్జీ మార్పు లో ప్రపంచ సహకారాన్ని పెంపొందించడానికి , సుస్థిర ఆర్థిక అభివృద్ధి ఎజెండాలో కేంద్ర బిందువుగా చేయడానికి భారతదేశం అధ్యక్షతన నాలుగు ఇటిడబ్ల్యుజి సమావేశాలు, వివిధ సైడ్ ఈవెంట్లు ,ఒక మంత్రిత్వ సమావేశం నిర్వహణకు ప్రణాళిక రూపొందించారు.

జీ ఓ 58, 59 క్రింద భూ క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు..!

-ఏప్రిల్ 30 వరకు నూతన దరఖాస్తులకు అవకాశం. ...

-కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, ఏప్రిల్ 02 (నేటి నిజం ప్రతినిధి): అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

జిఓ 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమించుకుని ఇండ్లు కట్టుకున్న పేదలు తమ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీ కరణకు కటాఫ్ తేదీని 2014 జూన్ 02 నుండి 2020 జూన్ 02 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు నూతనంగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 30 వరకు అవకాశం కల్పించిందని తెలిపారు.

లబ్ధిదారులు 2020 జూన్ 2 వ తేదీ లోపు సంబంధిత స్థలం వారి ఆధీనంలో ఉన్నట్లు ఆధారాలు చూపాల్సి ఉంటుందన్నారు.

జిల్లాలో అర్హులైన వారు

ఈ నెల 30 లోపు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

మెగా డీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదల చేయాలని అర్ధనగ్న ప్రదర్శన

అమరావతి, ఏప్రిల్ 3:కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 25 వేల ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ, 5600 పోస్టులకు గ్రూప్-2 నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ.. ఈరోజు డీవైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అధ్యక్షతన సోమవారం అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం ఖాళీలన్నింటినీ కలిపి ప్రతి సంవత్సరం డీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు డీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డిసెంబర్ 22వ తేదీ పార్లమెంటులో కేంద్ర మంత్రి ధర్మేంద్ర డీవైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఏఏ రహీం రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రప్రదేశ్ లో 50667 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కానీ పీడీఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని అడుగుతే కేవలం 774 పోస్టులే ఖాళీగా ఉన్నట్లు నిరుద్యోగులను మోసం చేసే విధంగా కుట్రపూరితమైన సమాధానం చెప్పారని తెలిపారు. గతంలో జాబ్ క్యాలెండర్ లో కానిస్టేబుల్ గ్రూప్ టు ఉద్యోగాల పైన కూడా ఇలాంటి ప్రకటనలే రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఇలాంటి అసంబద్ధ ప్రకటనలను మానేసి వాస్తవంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలకు తక్షణమే 25వేల పోస్టులతో డీఎస్సీని ప్రకటించాలని 5600 పోస్టులతో గ్రూప్ 2 ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 20వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు నిరుద్యోగులతో కలుపుకొని అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దిగవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష, నగర కార్యదర్శి హుస్సేన్ భాష జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్, నాయకులు విక్రం మధు రాము శివ శిను రాజు తిమ్మప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప నగర అధ్యక్షులు అమర్ నాయకులు తేజ డీఎస్సీ గ్రూప్ 2 నిరుద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నవారు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న యువతీ యువకులు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పాలనాయుగానికి చెందిన యువత అని, అదే తమకు బాగా కలిసి వచ్చే అంశమని, ప్రజల ఆశీస్సులో ముఖ్యమైన విషయమని శాస్త్ర సాంకేతిక వ్యవహారాల కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర) డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం అమ్రోహా జిల్లా హసన్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటిసారి ఓటు ప్రాక్కు వినియోగించుకోబోతున్నవారితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ యువత మొదటిసారి తమ ఓటు వేయబోతున్నారని వారు శ్రీ మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఆశీస్సులందిస్తారని, తమ ప్రభుత్వం సంపూర్ణమైన ఆశావహ దృక్పథంతో, ప్రగతిశీలక పాలన అందిస్తోందని ఆయన అన్నారు. ఈ తరానికి గత రెండు తరాలకు మధ్యన పూర్తిగా తేడా వుందని గత రెండు తరాలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిరాశ నిస్పృహల్లో జీవించారని ఆయన అన్నారు. గత రెండు తరాల యువతలో అనేక మంది విదేశాలకు వెళ్లిపోయారని, ఇండియాలో వుంటే భవిష్యత్తు వుండదని వారు భావించే వారని కేంద్ర మంత్రి అన్నారు.

ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. నేటి ఆత్మవిశ్వాసంతో వుందని, గతంలో విదేశాలకు వెళ్లిపోయినవారు సైతం ఇండియాకు తిరిగి రావాలనుకుంటున్నారని, ఇక్కడ అవకాశాలు వెతుక్కోవాలని చూస్తున్నారని ఆయన వివరించారు.

నేడు మొదటిసారి ఓటు వేస్తున్నవారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లయ్యే సమయానికి అంటే పాతిక సంవత్సరాలతర్వాత, కీలకమైన ఓటర్లుగా గుర్తింపు పొందుతారని, భారతదేశం ప్రగతిలో వారి పాత్ర ప్రధానంగా వుంటుందని కేంద్ర మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు.

గతంలో యువతను ఉద్దేశించి ఒక కార్యక్రమంలో ప్రధాని పేర్కొన్న మాటల్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. మొత్తం ప్రపంచమంతా భారతదేశ యువతవైపు చూస్తోందని, దేశ అభివృద్ధిలో యువత కీలకమని, ప్రపంచ అభివృద్ధిలో భారతదేశం కీలకంగా వుందని గతంలో ప్రధాని చెప్పిన మాటల్ని గుర్తు చేశారు. భారతదేశం పారదర్శకంగా వుందని, ప్రగతిశీల భావాలను కలిగి వుందని, దేశ అభివృద్ధి నేటి యువత భుజస్కంధాలపై వుందని ఆయన అన్నారు.

గత 8 సంవత్సరాల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఆయన ప్రత్యేకంగా పేర్కొనారు. తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు యువతను కేంద్రంగా చేసుకున్నవని అన్నారు. యువత తమ ముందున్న అవకాశాలను దక్కించుకునేలా వున్నాయని అన్నారు. గెజిటెడ్ అధికారులు కాకుండా ఎవరికివారు స్వంతంగా ధృవీకరణ పత్రాన్ని ఇచ్చుకునేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి అన్నారు. అంతే కాదు ఇంటర్వ్యూలను రద్దు చేయడం జరిగిందని తద్వారా ఉద్యోగాల నియామకంలో అక్రమాలు జరగకుండా చూస్తున్నామని అన్నారు.

2015 నాటి స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల సమయంలో ఎర్రకోట వేదిక మీదనుంచి మాట్లాడిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ స్టార్టప్ ఇండియా- స్టాండప్ ఇండియా నినాదమిచ్చిన విషయాన్ని గుర్తు చేసిన కేంద్ర మంత్రి ప్రధాని దార్శనికతను కొనియాడారు. ఆయన ఇచ్చిన పిలుపుతో 2014లో 350 మాత్రమే వున్న స్టార్టప్ కంపెనీలు 2022 నాటికి 80 వేలు అయ్యాయయని అన్నారు. 85 యూనికార్న్ కంపెనీలు (1 బిలియన్ డాలర్లు, అంతకంటే ఎక్కువ విలువ కలిగిన కంపెనీలు) తయారయ్యాయని అన్నారు. దాంతో నేటి యువతకు అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.

ప్రధాని శ్రీ నరేంద్రమోదీకి దేశ భవిష్యత్తుపట్ల ప్రత్యేక దార్శనికత వుందని, అందుకే ఆయన నూతన తరంపై ప్రత్యేక దృష్టి పెట్టి పాలన అందిస్తున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

టెన్త్ ప్రశ్నాపత్రం లీక్..

వికారాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ రాష్ట్రాన్ని ప్రశ్నాపత్రాల లీకేజ్ బెడద వీడటం లేదు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఇష్యూ ముగియక ముందే తాజాగా టెన్త్ ప్రశ్నాపత్రం లీకేజ్ కలకలం రేపుతోంది.

ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం 9:30 గంటలకు పరీక్షలు మొదలయ్యాయి. అయితే పరీక్ష మొదలైన ఏడు నిమిషాలలోపే అంటే 9:37 గంటలకే ప్రశ్నాపత్రం లీక్ అయ్యింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకుంది.ఎంతో పకడ్బందీగా నిర్వహించవలసిన పదో తరగతి వార్షిక పరీక్షల పేపర్ తాండూరు వాట్సాప్ సోషల్ మీడియాల గ్రూప్‌లలో ముందే చెక్కర్లుకొట్టింది.

తాండూర్‌లోని ఓ సెంటర్‌లో ప్రశ్నాపత్రం లీకైనట్లు సమాచారం. ఈ విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పేపర్ మనది కాదంటూ బుకాయించారు.

అయితే పరీక్షా సమయం అయిపోయిన తర్వాత 12:30 గంటలకు బయటకు వచ్చిన విద్యార్థుల దగ్గర పేపర్ చూడగా ఆ పేపర్ ఈ పేపర్ ఒకటే విధంగా ఉన్నట్టుగా తెలిసింది. దీంతో ముందుగానే పదో తరగతి పరీక్ష పేపర్ లీక్ అయిందని వెలుగులోకి రావడం జరిగింది. ప్రశ్నాపత్రం లీకేజ్‌తో టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రశ్నాపత్రం లీకేజ్‌పై వికారాబాద్ డీఈవో వివరణ ఇచ్చారు. తమ జిల్లాలో ఎలాంటి ప్రశ్నాపత్రం లీక్ అవలేదని చెబుతున్నారు.

అస్సాంలోని గౌహతిలో 'జీ20 ఎంప్లాయ్‌మెంట్ వర్కింగ్ గ్రూపు' రెండో తీసమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:భారతదేశపు అధ్యక్షతన జరగనున్న 'జీ20 ఎంప్లాయ్‌మెంట్ వర్కింగ్ గ్రూపు' (ఈడబ్ల్యూజీ) సమావేశం ఏప్రిల్ 03 నుండి 05 వరకు అస్సాం నగరంలోని గౌహతి నగరంలో జరగనుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి జీ20 నుంచి సభ్య దేశాల నుంచి 19 దేశాల వారు, 7 అతిథి దేశాలు మరియు 5 అంతర్జాతీయ సంస్థల నుండి 72 మంది ప్రతినిధులు సమావేశం కానున్నారు. అందరికీ బలమైన, స్థిరమైన, సమతుల్యమైన మరియు ఉద్యోగ-సంపన్నమైన వృద్ధి కోసం ప్రాధాన్యత కలిగిన కార్మికులు, ఉపాధి మరియు సామాజిక సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలపై సమీక్షించే ఆదేశం ఈడబ్ల్యూజీకి ఉంది. కార్మిక ఉపాధి కల్పన శాఖ (ఎంఓఎల్ఈ) భారతదేశపు అధ్యక్షతన జరగనున్న 'జీ20 ఎంప్లాయ్‌మెంట్ వర్కింగ్ గ్రూపు' (ఈడబ్ల్యూజీ) నోడల్ మంత్రిత్వ శాఖగా వ్యవహరిస్తోంది. జీ20 (ఈడబ్ల్యూజీ) యొక్క రెండో సమావేశం ఈడబ్ల్యూజీ 2023కి సంబంధించిన 3 కీలక ప్రాధాన్యతా రంగాల ఫలితాలపై ఏకాభిప్రాయాన్ని పెంపొందించే దిశగా కీలకమైన దశ. మూడు కీలక ప్రాధాన్యతా ప్రాంతాలు తి). ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్యత అంతరాన్ని పరిష్కరించడం తితి). గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ ఎకానమీ, మరియు సామాజిక భద్రత తితితి). సామాజిక రక్షణకు స్థిరమైన ఫైనాన్సింగ్. సమావేశం మొదటి రోజు ఎడ్యుకేషన్ వర్కింగ్ గ్రూప్, డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్, ఫైనాన్స్ ట్రాక్, జీ20 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రీసెర్చ్ సెంటర్, ఎల్20 మరియు బీ20 చైర్స్ వంటి విభిన్న ప్రాధాన్యతా రంగాలపై దృష్టి సారించే సెషన్‌లు ఉంటాయి. రెండో ఈడబ్ల్యూజీ సమయంలో మంత్రుత్వ కమ్యూనిక్ మరియు చర్చల సారాంశాలపై ఏకాభిప్రాయానికి వచ్చే ఫలిత పత్రాలపై చర్చ జరుగుతుంది. జీ20 దేశాలలో దాని అంతిమ అమలు ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క భవిష్యత్తు దిశను నిర్వచించడంలో కమ్యూనిక్ కీలకం. జీ20 ఈడబ్ల్యూజీ యొక్క మూడు రోజుల సమావేశం అస్సాం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే కార్యక్రమాలను కూడా కలిగి ఉంటుంది.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ.. ప్రయాణికులకు స్వల్ప గాయాలు..

తిరుపతి, ఏప్రిల్ 3: తిరుపతి నుండి అడపారెడ్డి పల్లి వెళుతున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటన 150 బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. వేదాంతపురం జంక్షన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న ఆర్టీసీ బస్సును తిరుచానూరు నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో బస్సు పల్టీ కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇదిలా ఉండగా సర్కిల్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రెండు మూడు రోజులకు ఒకసారి ప్రమాదాలు జరుగుతున్నాయని, అనేక మంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు బ్రిడ్జి నిర్మాణానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలి : MSP నేత మందకుమార్ మాదిగ

వరంగల్, ఏప్రిల్ 3: ఎస్సీల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదం తెలిపే విధంగా బీజేపీ రాష్ట్ర, జాతీయ నేతలతో మాట్లాడి ఒప్పించాలని MRPS జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురలు రావు పద్మకు వినతి పత్రం సమర్పించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా MSP ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంద కుమార్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా బిజెపి జిల్లా రాష్ట్ర కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 1994లో MRPS ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ షెడ్యూల్ కులాల వర్గీకరణకు అనుకూలమనే చెబుతున్నది. కానీ పార్లమెంట్లో బిల్లు పెట్టి షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదని అన్నారు.

భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న వర్గీకరణ విషయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకొనే విషయంలో చిత్తశుద్ధి ప్రదర్శించక పోవడం మాదిగలను ఆవేదనకు గురి చేస్తున్నదని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో సంపూర్ణ మెజారిటీతో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏ డిమాండ్ లేని, ఎలాంటి ఉద్యమాలు లేని అనేక అంశాలు పార్లమెంటులో బిల్లు పెట్టి నెగ్గించుకున్న సందర్భాలు ఈ మధ్యలో చాలా ఉన్నాయి. గత 28 సంవత్సరాలుగా పార్టీ విధానంలో భాగంగానే మద్దతు పలికిన ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎందుకు సరైన నిర్ణయం తీసుకోలేక పోతున్నారో అర్థం కాని అంశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యనే కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై షెడ్యూల్ కులాల వర్గీకరణ విషయంలో సదాశివ కమిషన్ ని ఆమోదిస్తూ క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని ఢిల్లీకి పంపించడం జరిగింది. అదే విధంగా తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ తీర్మానాలు గతంలోనే ఢిల్లీకి పంపడం జరిగింది. ఈ పరిస్థితులలో జాతీయ స్థాయి నాయకత్వాన్ని ఒప్పించి షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే దిశగా మీ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం తెలిపే విధంగా బీజేపీ పార్టీ చొరవ తీసుకోకపోతే రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి మాదిగల నుండి బలమైన నిరసన వస్తుందని హెచ్చరించారు.

పెట్రోల్ బంకుల్లో తూనికలు, కొలతల శాఖ అధికారుల తనిఖీలు

తిరుపతి, ఏప్రిల్ 3: తిరుపతి నగరంలో సోమవారం లీగల్ మెట్రాలజీ స్క్వాడ్ విస్తృతంగా పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రేణిగుంట సమీపంలో ఉన్న తేజ సర్వీస్ స్టేషన్ నందు తనిఖీలు నిర్వహించగా ఐదు లీటర్ల పెట్రోల్ గాను 30 ఎంఎల్ నాజిల్స్ నందు తక్కువగా ఉండడంతో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులు కొనసాగిస్తూ ఉంటామని తెలియజేశారు. ఇటీవల కాలంలో పెట్రోల్ బంకులపై పలు ఆరోపణలు రావడంతో తూనికలు కొలతల శాఖ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్, సుబ్బారెడ్డి, డిప్యూటీ కంట్రోలర్ దయాకర్ రెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్, అసిస్టెంట్ కంట్రోలర్ అప్పలరాజు, సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

పవన్ కళ్యాణ్ కు ఢిల్లీ పర్యటన కలిసి వచ్చేనా ?

న్యూఢిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్న పవన్ ..పవన్ వెంట నాదెండ్ల మనోహర్ ఉన్నారు. పవన్ ఢిల్లీ పర్యటన రాజకీయంగా ప్రాధాన్యతను తీసుకువచ్చింది. గతంలో బీజేపీ తో కలిసి పనిచేస్తామని పవన్ చెప్పిన తర్వాత.. జగన్‌పై ఏ విధంగా పోరాటం చేయాలనే దానిపై రోడ్‌మ్యాప్ ఇస్తామని బీజేపీ అధిష్టానం చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఏం చేయాలనే దానిపై బీజేపీ అధిష్టానం ఇప్పటి వరకు రోడ్ మ్యాప్ ఇవ్వలేదని పవన్ చెప్పుకొచ్చారు. మరోవైపు రాబోయే ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోరాటం చేయాలంటూ పార్టీ నేతలు కోరుతున్న నేపథ్యంలో బీజేపీతో ఉన్న బంధంపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలోనే ఈరోజు అమిత్‌షా, జేపీ నడ్డాలతో పవన్ కళ్యాణ్ సమావేశమై చర్చించనున్నారు. బీజేపీ, జనసేన బంధంపై ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అయితే ఏపీలో బీజేపీ, జనసేన మధ్య సఖ్యత లేదని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన ఓటు బీజేపీకి పడలేదు అంటూ మాజీ ఎమ్మెల్సీ మాధవ్ బహిరంగంగానే ఆరోపించారు. అసలు జనసేనతో పొత్తు ఉందా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. జనసేనతో పొత్తు ఉన్నా లేనట్టే అంటూ మాధవ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజేపీతో కలిసి పోరాటమా లేక విడివిడిగా పోరాటమా అనేది ఈ పర్యటనలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జనసేన, బీజేపీ కలిసి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ ఇప్పటి వరకు కూడా ఒక్కసారి కూడా కలిసి పోరాటం చేయని పరిస్థితి. బీజేపీ, జనసేన మధ్య బంధం కొనసాగుతుందా.. ఇక్కడి వరకే పరిమితం అవుతుందా అనేది చూడాల్సి ఉంది.

బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

ఖమ్మం,ఏప్రిల్ 31: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ లతో కలిసి చైర్మన్, దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మహనీయులను, పోరాటయోధులను స్మరించుకునేందుకు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోతి,నాయకులు అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్,బండారు నరేష్, మార్గం శ్రీనివాసరావు,చింతలచెరువు లక్ష్మి,చిత్తారు సింహాద్రి,కూరాకుల వలరాజు,పెల్లూరి విజయ్ కుమార్,పి.ప్రభాకర్,ఎ.రామారావు,మేకల సుగుణా రావు,పెరుగు వెంకన్న,మూడుముంతల గంగరాజు, చిలకల వెంకటనర్సయ్య, వాగ్దాని నరేష్,దేవర వెంకన్న,కాటం యాదయ్య,కాటం కొమరయ్య, జయ్యాల రాంమల్లేశం,దయ్యాల నాగేశ్వరరావు, మాలిగ గౌరీశంకర్,ఉపేందర్,పెద్ద కుమార స్వామి, బాలెం బిక్షం,జిల్లా అధికారులు,సిబ్బంది,బిసి కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్

ఖమ్మం,ఏప్రిల్ 3: (నేటినిజం ప్రతినిధి):(నేటి నిజం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ఫిర్యాదులపై బాధితులు అనుమానాలను నివృత్తి చేస్తూ పారదర్శకతను పెంపొందించాలని సూచించారు. వాస్తవ పరిస్థితులకు పరిశీలించి...

త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యగల కారణాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ,వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలపై వచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

ఖమ్మం,ఏప్రిల్ 3: (నేటి నిజం ప్రతినిధి): దొడ్డి కొమురయ్య 96వ జయంతిని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్, ప్రొబేషనర్ ఐపిఎస్ అధికారి అభినాష్ కుమార్ పాల్గొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణలో భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ తొలిఅమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ వెంకటస్వామి,ఏవో అక్తరు నీసాబేగం,ఏఆర్ సాంబశివ రావు,సిఐలు సాంబరాజు, తమ్మ గోపి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్)2.0 కోసం సిఎస్ఆర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:దేశంలో అన్ని పట్టణ ప్రాంతాలను బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతాలుగా (ఒడిఎఫ్) అభివృద్ధి చేసి, శాస్త్రీయ విధానంలో వెలువడుతున్న మొత్తం ఘన వ్యర్థాలను శుద్ధి చేయడం లక్ష్యంగా 2014 అక్టోబర్ నెలలో స్వచ్ఛ భారత్ మిషన్ -అర్బన్ (ఎస్ బి ఎం -యు) ప్రారంభమయ్యింది. స్వచ్ఛ భారత్ మిషన్ -అర్బన్ లో సాధించిన ప్రగతిని కొనసాగించడానికి పథకం 2వ దశ స్వచ్ఛ భారత్ మిషన్ -అర్బన్ 2.0 ప్రారంభమయ్యింది. గృహాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు/ ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగించిన నీటిని శుద్ధి చేయడం,విద్యా, సమాచారం ప్రచారం, సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, పరికరాల నిర్వహణపై శిక్షణ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం విధులు సమకూరుస్తోంది.

2014లో స్వచ్ఛ భారత్ మిషన్ -అర్బన్ ప్రారంభమైన నాటి నుంచి 62.81 లక్షల ఇళ్లలో మరుగుదొడ్లు (ఐ హెచ్ హెచ్ ఎల్), 6.36 లక్షల సామాజిక మరుగుదొడ్లు/ ప్రజా మరుగుదొడ్ల (సిటి/పిటి) నిర్మాణం పూర్తయింది. మొత్తం 92,634 వార్డులలో 89,699 వార్డులలో వ్యర్థాలను ఇంటింటి నుంచి సేకరిస్తున్నారు. వెలువడిన ప్రాంతంలోనే వ్యర్థాలను వేరు చేసే కార్యక్రమం 83,487 వార్డులలో అమలులో ఉంది. వెలువడుతున్న వ్యర్థాలలో 75% వ్యర్థాలు శుద్ధి అవుతున్నాయి.

అమృత్ లో సాధించిన ప్రగతిని కొనసాగించడానికి 2021లో అమృత్ 2.0 ప్రారంభమయ్యింది. మౌలిక సదుపాయాల కల్పన , సంస్కరణలు అమలు ద్వారా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సులభతరం జీవం సౌలభ్యం కల్పించాలన్న లక్ష్యంతో అమృత్ పథకం అమలు జరుగుతోంది. అమృత్ పథకంలో భాగంగా 1,29,636 కోట్ల రూపాయల ఖర్చు అంచనాలతో రూపొందిన 6,527 రాష్ట్ర నీటి సరఫరా కార్యాచరణ ప్రణాళికలకు కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. 2,996 నీటి సరఫరా ప్రాజెక్టులను 87,896 కోట్ల రూపాయల ఖర్చుతో చేపడతారు. 37,636 కోట్ల రూపాయల ఖర్చుతో 447 వ్యర్థాలను శుద్ధి చేసే కేంద్రాలను, 439 కోట్ల రూపాయల ఖర్చుతో 982 పార్కులు/ హరిత అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుంది. ఆమోదించిన ప్రాజెక్టులలో ఇప్పటికే 103.99 కోట్ల రూపాయల ఖర్చుతో 20 ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయింది. 5634.55 కోట్ల అంచనాలతో చేపట్టిన పనుల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.

దేశంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో 1,41,600 కోట్ల రూపాయల ఖర్చుతో పనులు చేపట్టే విధంగా స్వచ్ఛ భారత్ మిషన్ -అర్బన్ 2.0, అమృత్ 2.0 పథకాలు 2021 అక్టోబర్ 1వ తేదీన ప్రారంభమయ్యాయి. 2,77,000 కోట్ల రూపాయలను కేంద్ర తన వాటాగా విడుదల చేస్తుంది. రాష్ట్రాలు, స్థానిక పట్టణ సంస్థలు,ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తారు. ఈ రెండు ప్రాజెక్టుల అమలులో సిఎస్ ఆర్ వాటా ఉండాలని నిబంధన ఏమీ లేదు.

స్వచ్ఛ భారత్ మిషన్ -అర్బన్ 2.0, అమృత్ 2.0 పథకాలతో సహా అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాల కింద నిధులు విడుదల చేయడానికి సంబంధించి 2021 మార్చి 23న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఖర్చుల విభాగం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. దీని ప్రకారం షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు లో ఉన్న సింగిల్ నోడల్ అకౌంట్ ద్వారా ఒక సింగిల్ నోడల్ ఏజెన్సీ నిధుల విడుదల ప్రక్రియను పర్యవేక్షిస్తుంది. అవసరాలకు అనుగుణంగా రాష్ట్రాలు విడుదల చేసిన నిధుల వివరాలు తెలియజేస్తూ కార్యక్రమాలను అమలు చేయడానికి ఏర్పాటైన సంస్థ జీరో బాలన్స్ విధానంలో సింగిల్ నోడల్ అకౌంట్ ద్వారా నిధులు పొంది, నిధుల వినియోగంపై నివేదిక అందిస్తుంది.

ఈ సమాచారాన్ని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

కేరళలోని తిరువనంతపురంలో 2023 ఏప్రిల్ 4 నుంచి 6 వరకు మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ రెండో జీ20 సాధికార సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:మహిళా సాధికారత అనేది కేవలం సామాజిక న్యాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు, ఇది ఆర్థిక అనివార్యం కూడా. ప్రపంచ జీడీపీలో 80 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 75 శాతం, ప్రపంచ జనాభాలో 60 శాతం జీ20 సభ్యదేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జీ-20 భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వృద్ధిని, శ్రేయస్సును కాపాడటంలో వ్యూహాత్మక పాత్ర పోషిస్తుంది. మహిళా సాధికారత, లింగ సమానత్వాన్ని అందించడానికి కూడా ఇది భారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది.

జీ20 అలయన్స్ ఫర్ ది ఎంపవర్మెంట్ అండ్ ప్రోగ్రెషన్ ఆఫ్ ఉమెన్స్ ఎకనామిక్ రిప్రజెంటేషన్ (ఇ ఎం పి ఒ డబ్ల్యు ఇ ఆర్)అనేది ప్రైవేట్ రంగంలో మహిళా నాయకత్వం , సాధికారతను వేగవంతం చేయడమే లక్ష్యంగా కలిగిన జి 20 వ్యాపార నాయకులు , ప్రభుత్వాల కూటమి. భారత్ ప్రెసిడెన్సీ కింద జీ20 ఎంపవర్ సమ్మిట్ 2023 మహిళల నేతృత్వంలోని భారత అభివృద్ధి ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఫిబ్రవరి 11,12 తేదీల్లో ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో జీ20 ఎంపవర్ ఆవిర్భావ సమావేశం జరిగింది. కేరళలోని తిరువనంతపురంలో 2023 ఏప్రిల్ 4 నుంచి 6 వరకు రెండో ఎంపవర్ సమావేశం జరగనుంది.

'మహిళా సాధికారత: ఈక్విటీ అండ్ ఎకానమీకి విన్-విన్' అనేది జీ20 ఎంపవర్ రెండవ సమావేశం ఇతివృత్తం.

జి 20 అధ్యక్ష హోదా తో భారత్ సమ్మిళిత, సమానమైన, ప్రతిష్టాత్మక, నిర్ణయాత్మక, కార్యాచరణ తో మహిళా ఆర్థిక సాధికారత దిశగా పరివర్తనాత్మక మార్పులను ముందుకు తీసుకు వెళ్లడంపై దృష్టి పెట్టింది. మునుపెన్నడూ లేని విధంగా నేడు ప్రపంచ దేశాలు మహిళా సాధికారతపై దృష్టి సారించాయి. భారతదేశ జి 20 అధ్యక్ష పదవి క్లిష్టమైన సమయంలో వచ్చింది. అయినా ఇది సరైన సమయం కూడా. తిరువనంతపురంలో జరిగే 2వ ఎంపవర్ సమావేశం లో మహిళా సాధికారతను వేగవంతం చేయడానికి గతం లో అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన దేశాల హయాంలో జీ20 ఎంపవర్ అలయన్స్ కింద చేసిన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లి బలోపేతం చేయనున్నారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజ్పారా మహేంద్రభాయ్ హాజరై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ సమావేశానికి జీ20 ఎంపవర్ 2023 చైర్ పర్సన్ డాక్టర్ సంగీతారెడ్డి హాజరై ప్రసంగించనున్నారు. మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఇందేవర్ పాండే, జి 20 సెక్రటేరియట్, భారత ప్రభుత్వ, కేరళ ప్రభుత్వ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

2525 బ్రిస్బేన్ లక్ష్యాల దిశగా మహిళా సాధికారత ద్వారా ఆర్థిక ప్రగతి సాధించడం అనే అంశంపై ప్రారంభ ప్లీనరీ సెషన్ తో జీ20 సాధికారత 2వ సమావేశం ప్రారంభం కానుంది.

అనంతరం ప్యానెల్ డిస్కషన్స్ జరుగుతాయి. మెంటరింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ను ముందుకు తీసుకెళ్లడం, మార్కెట్ యాక్సెస్ , ఫైనాన్సింగ్; వ్యాపారాలను విస్తరించడంలో స్టెమ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ పాత్ర; క్షేత్రస్థాయితో సహా అన్ని స్థాయిల్లో నాయకత్వాన్ని ఎనేబుల్ చేయడం; మహిళా సాధికారత కోసం మానసిక, నివారణ ఆరోగ్యంతో సహా సంపూర్ణ శ్రేయస్సు; నాణ్యమైన విద్య లభ్యత, డిజిటల్ ఫ్లూయెన్స్ ,జీవితకాల అభ్యసన కోసం పెట్టుబడులను పెంచడం; శాస్త్రీయ, సంప్రదాయేతర రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ఈ చర్చల్లో ప్రధానమైనవిగా చెప్పుకోవచ్చు.

ఏప్రిల్ 4న జరిగే సైడ్ ఈవెంట్స్ లో 'స్కూల్ టు వర్క్' పరివర్తనలు, కెరీర్ డెవలప్ మెంట్ అవకాశాలు, కేర్ ఎకానమీకి మద్దతు ఇవ్వడానికిన్ఫ్రాస్ట్రక్చర్ లో పెట్టుబడి పెట్టడం; మహిళా సాధికారత కోసం కార్పొరేట్ సంస్కృతిని నావిగేట్ చేయడం వంటి చాలా ముఖ్యమైన అంశాలను ప్యానెల్ డిస్కషన్ల రూపంలోచర్చిస్తారు.

టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, కాయిర్ సాగు, ఉత్పత్తి, మహిళల నేతృత్వంలోని ఎఫ్ పి ఒ లు , మహిళలు తయారు చేసిన స్వదేశీ బొమ్మలు, చేనేత, హస్తకళలు, ఆయుర్వేద, వెల్నెస్ ఉత్పత్తులను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ లో ప్రదర్శిస్తారు. ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించే డిజిటల్ ఫీచర్లు ఈ ఎగ్జిబిషన్ లో ఉంటాయి.

సెషన్లతో పాటు, కేరళ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ విలేజ్ (కెఎసివి) సందర్శన కు కూడా ఏర్పాటు చేశారు. ఇది ప్రతినిధులకు భారతీయ కళలు ,హస్తకళలను పరిచయం చేస్తుంది . వారికి హస్తకళల నిపుణులతో సంభాషించే అవకాశాన్ని అందిస్తుంది.

సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే వారు భారతదేశ సాంప్రదాయ పద్ధతులు, చక్కటి వంటకాలను ఆస్వాదించేలా స్థానిక వంటకాలు , చిరుధాన్యాల ఆధారిత ఆహారాన్ని కూడా వడ్డిస్తారు.

ముగింపు ప్లీనరీ సమావేశం లో కీలక ఫలితాలను గుర్తించడం, ఏకాభిప్రాయ అంశాలపై జీ20 సాధికారత ప్రాధన్యాలలో కార్యాచరణ ఖరారు పై దృష్టి పెడతారు.

జి 20 ఎంపవర్ ముగింపు ప్లీనరీ ప్రారంభ సమావేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధిపై దాని సమిష్టి నమ్మకాన్ని పునరుద్ఘాటించింది. కూటమి తక్షణ, దృఢమైన, సాహసోపేతమైన , పరివర్తన చర్యల ద్వారా లింగ అంతరాన్ని (వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2022) పూడ్చడానికి 132 సంవత్సరాలు పడుతుందనే భావనను చెల్లుబాటు కానివ్వ రాదని ప్రతిజ్ఞ చేసింది.

వివిధ సమావేశాల్లో జరిగే థీమాటిక్ చర్చలు, సంభాషణలు జీ20 ఎంపవర్ ప్రకటనలో ప్రతిబింబిస్తాయి. జీ20 నేతలకు సిఫార్సులుగా వీటిని అందచేస్తారు. అన్ని అంతర్జాతీయ సమావేశాల్లో ప్రధాన ఈవెంట్లు,, సైడ్ ఈవెంట్ల ఫలితాల నుంచి వెలువడే ఏకాభిప్రాయ అంశాలు జీ20 ఎంపవర్ 2023 ప్రకటనలో భాగంగా ఉంటాయి. మెరుగైన రేపటిని సాధించే ప్రయత్నాల్లో మహిళలను కేంద్రబిందువుగా ఉంచుతూనే, ఆర్థిక శ్రేయస్సు దిశగా తదుపరి దశ అభివృద్ధి ఎజెండాను నిర్దేశించడంలో జి 20 ఎంపవర్ కీలక పాత్ర పోషిస్తుందని భారతదేశం విశ్వసిస్తోంది.

"మీరు మీ భవిష్యత్తును సరిగ్గా పొందాలనుకుంటే, మీరు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలనుకుంటే, మహిళలు చర్చకు కేంద్రంగా ఉన్నారని నిర్ధారించుకోండి . మీ నిర్ణయంలో మహిళలు కేంద్రబిందువుగా ఉన్నారని నిర్ధారించుకోండి". - శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ, గౌరవ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి, ఎంపవర్ ఇన్సెప్షన్ మీటింగ్, ఆగ్రా.

ఎం ఓ ఐ ఎల్ లిమిటెడ్ ఎఫ్ వై'23లో కంపెనీ స్థాపించిన నాటి నుండి 2వ అత్యధిక ఉత్పత్తిని నమోదు చేసింది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:ఎం ఓ ఐ ఎల్ లిమిటెడ్ ప్రారంభమైనప్పటి నుండి దాని రెండవ అత్యధిక ఉత్పత్తిని నమోదు చేసింది, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 13.02 లక్షల టన్నుల మాంగనీస్ (ఓని) ఖనిజ ఉత్పత్తితో మునుపటి సంవత్సరం రికార్డు కంటే 6% వృద్ధిని నమోదు చేసింది. ఎఫ్ వై'23లో రూ.245 కోట్ల మూలధన వ్యయం కూడా సాధించింది, ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం కంటే 14% ఎక్కువ.

శ్రీ అజిత్ కుమార్ సక్సేనా, సీ ఎం డీ, ఎం ఓ ఐ ఎల్ లిమిటెడ్, ఎం ఓ ఐ ఎల్ విజయాలపై అభినందనలు తెలిపారు.

ఎం ఓ ఐ ఎల్ రాబోయే సంవత్సరాల్లో మరింత అధిక స్థాయి ఉత్పత్తిని సాధించేందుకు సిద్ధంగా ఉందని, దాని కోసం వ్యూహాలు మరియు కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.

అన్వేషణపై అత్యధిక ప్రాధన్యతతో, ఎఫ్ వై"23లో ఎం ఓ ఐ ఎల్ అత్యుత్తమ అన్వేషణాత్మక కోర్ డ్రిల్లింగ్‌ను ఎఫ్ వై '23లో నిర్వహించింది,

గత 5 సంవత్సరాల్లో సాధించిన సగటు అన్వేషణ కంటే 2.7 రెట్లు. అదే దాని ప్రస్తుత గనుల నుండి మెరుగైన ఉత్పత్తికి ఆధారం మాత్రమే కాకుండా దేశంలో కొత్త మాంగనీస్ గనులను తెరవడానికి పునాది అవుతుంది.

విద్యుద్విశ్లేషణ మాంగనీస్ డయాక్సైడ్ (ఇఓఆ) అమ్మకాల టర్నోవర్ కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది, ఇది మునుపటి సంవత్సరం కంటే 2 రెట్లు ఎక్కువ.

ఈ ఎం డీ 100% దిగుమతి ప్రత్యామ్నాయ ఉత్పత్తి, ఇది ఎక్కువగా ఫార్మాస్యూటికల్స్ మరియు బ్యాటరీల తయారీకి ఉపయోగించబడుతుంది.

ఎం ఓ ఐ ఎల్ గురించి: ఎం ఓ ఐ ఎల్ లిమిటెడ్ భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ అడ్మినిస్ట్రేటివ్ నియంత్రణలో ఉండే షెడ్యూల్-ఏ, మినీరత్న కేటగిరీ-ఎ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. ఎం ఓ ఐ ఎల్ దేశంలో మాంగనీస్ ధాతువు దేశీయ ఉత్పత్తిలో ది45% కలిగిన అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది.

ఎం ఓ ఐ ఎల్ మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్ లలో పదకొండు గనులను నిర్వహిస్తోంది.

కంపెనీ 2030 నాటికి ఉత్పత్తిని రెట్టింపు కంటే ఎక్కువగా 3.00 మిలియన్ టన్నులకు పెంచాలనే ప్రతిష్టాత్మక దృష్టిని కలిగి ఉంది. ఎం ఓ ఐ ఎల్ గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశాలో వ్యాపార అవకాశాలను కూడా అన్వేషిస్తోంది.

ట్రాయ్ ముసాయిదా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రిపీలింగ్ రెగ్యులేషన్స్, 2023 ను లబ్దిదారుల నుండి సూచనలను వ్యాఖ్యలను ఆహ్వానిస్తూ విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఈరోజు ముసాయిదా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రిపీలింగ్ రెగ్యులేషన్స్, 2023 ను లబ్దిదారుల నుండి సూచనలను వ్యాఖ్యలను ఆహ్వానిస్తూ విడుదల చేసింది.

ట్రాయ్ డయల్-అప్ మరియు లీజు లైన్ ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్, 2001 (4 ఆఫ్ 2001) సేవల నాణ్యతపై నియంత్రణను 10 డిసెంబర్ 2001న విడుదల చేసింది. ఈ నిబంధన అన్ని ప్రాథమిక సేవా ఆపరేటర్లు మరియు ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు ప్రస్తుత ఆపరేటర్లు బీ ఎస్ ఎన్ ఎల్, ఎం టీ ఎన్ ఎల్ మరియు వీ ఎస్ ఎన్ ఎల్ తో పాటు వర్తిస్తుంది. సేవా పారామితుల నాణ్యతను నిర్దేశించడం యొక్క ఉద్దేశ్యం నెట్‌వర్క్ పనితీరు యొక్క నిబంధనలను నిర్దేశించడం ద్వారా సర్వీస్ ప్రొవైడర్ తన నెట్‌వర్క్ యొక్క సరైన డైమెన్షన్ ద్వారా కస్టమర్ సంతృప్తిని సాధించాల్సిన అవసరం ఉంది; వివిధ సర్వీస్ ప్రొవైడర్లు అందించిన పనితీరు స్థాయిని పర్యవేక్షించడానికి మరియు ఇంటర్నెట్ సేవల చందాదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, సేవా నాణ్యతను ఎప్పటికప్పుడు కొలవడానికి మరియు పేర్కొన్న నిబంధనలతో పోల్చడానికి ఈ నిబంధనలు ఉపకరిస్తాయి.

తక్కువ వేగవంతమైన ఇంటర్నెట్‌ని యాక్సెస్ చేయడానికి డయల్ అప్ సేవ మాత్రమే అందుబాటులో ఉన్న సమయంలో ఈ నిబంధనలు జారీ చేయబడినట్లు గమనించబడింది. కాలక్రమేణా, టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు వైర్‌లైన్ మరియు వైర్‌లెస్ రెండూ సాంకేతికతలపై హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించడానికి అభివృద్ధి చెందాయి. లీజుకు తీసుకున్న లైన్ యాక్సెస్ సేవలు సాధారణంగా ఎంటర్‌ప్రైజెస్‌కు ఐ ఎస్ పీ లైసెన్స్‌ని కలిగి ఉన్న ఇంటర్నెట్ గేట్‌వే సర్వీస్ ప్రొవైడర్లు (ఎఉూఖలు) అందిస్తున్నాయి, ఇది సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ (ూఒం) ఆధారిత సేవ. ఎస్ ఎల్ ఎ ఆధారిత సేవ అయినందున, కాంట్రాక్టు పక్షాల మధ్య ఒప్పందం సేవ నాణ్యతకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిబంధనలను అనుసరించాలి. అందువల్ల, డయల్-అప్ మరియు లీజుకు తీసుకున్న లైన్ ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్, 2001 యొక్క సేవల నాణ్యతపై నియంత్రణ ప్రస్తుత సందర్భానికి తగినట్లుగా లేదు.

పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి అమలులోకి వచ్చేటటువంటి డయల్-అప్ మరియు లీజుకు తీసుకున్న లైన్ ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్ సేవల నాణ్యతపై నియంత్రణ 2001 (4 ఆఫ్ 2001)ను రద్దు చేయాలని అథారిటీ భావిస్తోంది.

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రిపీలింగ్ రెగ్యులేషన్స్, 2022 ముసాయిదా రెగ్యులేషన్ ట్రాయ్ వెబ్‌సైట్ www.trai.gov.in లో అందుబాటులో ఉంది మరియు 17 ఏప్రిల్ 2023 వరకు లబ్దిదారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు.

యువ ఉత్సవ్‌లో కేశవ్ కుమార్ కు గౌరవ సన్మానం

హైదరాబాద్ ఏప్రిల్3 :నెహ్రూ యువ కేంద్రం నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ లో వివిధ అంశాలపై జరిగిన పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు గాను ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీమతి కుంచాల సునీత చేతుల మీదుగా ప్రముఖ సైకాలజిస్టు, సోషల్ వర్కర్ టి. కేశవ్ కుమార్ కు గౌరవ సన్మానం జరిగింది.

ఈ కార్యక్రమం జిల్లా ఎన్వైకే యూత్ ఆఫీసర్ శైలీ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి,ఆల్ ఇండియా రేడియో పిఇఎక్స్ మోహన్ దాస్, ప్రొఫెసర్ డాక్టర్. త్రివేణి, తదితరులు పాల్గొన్నారు

తాండూరులో టెన్త్ పేపర్ లీక్.. పోలీసుల అదుపులో ఇంటి దొంగ ..

రంగారెడ్డి, ఏప్రిల్ 3: వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూరులో ఈరోజు పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రం వాట్సాప్ లో ప్రత్యక్షమైంది. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు పరీక్ష ప్రారంభమైంది. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికి పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రం వాట్సాప్ లో ప్రత్యక్షమైంది. తాండూరులోని ఒక వాట్సాప్ గ్రూప్ లో ఉదయం 9 గంటల 37 నిమిషాలకు తెలుగు ప్రశ్నాపత్రం ప్రత్యక్షమైంది. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రంను వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేశారు. కొద్ది సేపటికి దానిని తొలగించారు. తాండూరులోని ప్రభుత్వ నెంబర్(1) పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు బందెప్ప పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రంను వాట్సాప్ లో పోస్ట్ చేసినట్లు గుర్తించారు. బందెప్పకు పైన పేర్కొన్న ప్రభుత్వ పాఠశాలలో ఇన్విజిలేటర్(రిలీవర్) గా విధుల్లో ఉన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సీరియస్ అయ్యారు. జరిగిన ఘటనపై పోలీసు శాఖతో పాటు విద్యాశాఖ విచారణ ప్రారంభించింది.

ప్రశ్నాపత్రాలు ఉదయం 9 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పాఠశాలకు భద్రత మధ్య తీసుకవస్తారు. ఉదయం 9 గంటల 15 నిమిషాలకు ప్రశ్నాపత్రాలను ఆయా పాఠశాలల్లో విడదీస్తారు. అనంతరం 9 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రంలోని విద్యార్థులకు అందజేస్తారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్ లను అనుమతించరు. మరి ప్రభుత్వ ఉపాధ్యాయుడు బందెప్ప తన సెల్ ఫోన్ ను ఎలా పరీక్ష కేంద్రంలోకి తీసుకువెళ్లారనేది తేలాల్సి ఉంది. పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రంను వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేసిన బందెప్పను పోలీసులు అందుపులోకి తీసుకున్నారు. గతంలో బందెప్పపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. పాఠశాల గదిలో ఒక విద్యార్థినిని వేధించడంతో కేసు నమోదు చేశారు. తాజా ఘటనపై విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. ఇది ప్రశ్నాపత్రం లీక్ కాదని తెలిపారు. ప్రశ్నాపత్రాల నిర్వహణ లోపంగా పేర్కొన్నారు. పరీక్షకు ముందు ప్రశ్నాపత్రాలు బయటకు వస్తే లీక్ అవుతుందని.. పరీక్ష ప్రారంభం తరువాత బయటకు వస్తే నిర్వహణ లోపంగా పేర్కొంటారని అన్నారు.

ప్లాస్టిక్ ను తరిమికొడదాం.. స్వచ్ఛత మనందరి బాధ్యత : ఎమ్మెల్యే జీఎంఆర్

మెదక్, ఏప్రిల్ 3:(నేటినిజం ప్రతినిధి):పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ ను నియంత్రించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఎంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పటాన్చెరువు శాసనసభ్యుల గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మైత్రి మైదానం వరకు ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రధానంగా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా స్వచ్ఛ ఆటోలకు అందించడంతోపాటు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను వినియోగం చేయవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్ల ఆవరణలో మొక్కల పెంపకానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, జీహెచ్ఎంసీ అధికారులు, సైక్లింగ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి తొలి వేగుచుక్క దొడ్డి కొమరయ్య

- డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లిబాబుయాదవ్

ఖమ్మం,ఏప్రిల్ 3: (నేటినిజం ప్రతినిధి): భూమి కొరకు భుక్తి కొరకు వెట్టి చాకిరి విముక్తి కోసం,జాకీర్దారుల

నైజాం నిరంకుశ పాలన విముక్తి కొరకు సాయుధ పోరాటంలో దొరల తూటాలకు నేలకొరిగిన మొట్టమొదటి అమరవీరుడు, తెలంగాణ నిర్మాణ తొలి వేగుచుక్క దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ద్వారానే ఈరోజు తెలంగాణ సాధించుకున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 96వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి అమరవీరుడు దొడ్డి కొమరయ్యకు జోహార్లు అని నినాదించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ..పోరాడితే పోయేదేమీ లేదు-బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదంతో తెగింపుతో ఉక్కు సంకల్పంతో ప్రాణాలను తృణప్రాయంగా భావించిన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని ప్రస్తుత జనగామజిల్లా కడవెండి గ్రామంలో ఒక సామాన్య గొర్రెల పెంపకందారుల కుటుంబంలో జన్మించాడని తెలిపారు. ఆనాటి నిజాంపాలనలో పటేల్ పట్వారిల దుర్మార్గులతో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి, దొరల పాలనతో విసిగిపోయిన దొడ్డి కొమరయ్య ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో గుతపల సంఘానికి అధ్యక్షత వహించి దొరల గడీల ముందు నుండి ఊరేగింపుగా వెళుతుంటే దేశ్ ముఖ్ రామచంద్రా రెడ్డి,తల్లి జానకమ్మల అకృత్యాలకు వ్యతిరేకంగా నినాదిస్తుంటే, రజాకార్లు జనంపైకి తుపాకీ కాల్పులు జరపడం జరిగింది. ఆ తుపాకి తూటాలకు ఎదురొడ్డి ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య నేలకొరిగి రక్తాక్షరాలతో లిఖించి తెలంగాణకు నాంది పలికాడని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా చేయాలని, జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య జిల్లాగా నామకరణం చేయాలని, ట్యాంక్ బండపై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు,చింతల పెద్ద వెంకయ్య,భానోత్ వీరనాగులు, గుగులోత్ కిషన్,మేకల మహేష్ బాబు,వెంకన్న, బాబు పాల్గొన్నారు.

బలగం సినిమాకు అవార్డుల పంట..

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎలాంటి అంచనాల్లేకుండా విడుదలై బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపిస్తుంది బలగం మూవీ. ప్రముఖ కమెడియన్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి తొలివారంలో విడుదలైంది. మొదటి రోజు నుంచి పాజిటీవ్ రివ్యూలు తెచ్చుకుని ఇప్పటికీ మంచి ప్రదర్శనను కొనసాగిస్తుంది. తెలంగాణ సంస్కృతి, పల్లెటూరి పచ్చదనాన్ని, మానవ బంధాల పరిమళాన్ని వెండి తెరపై అద్భుతంగా ఆవిష్కరించిన తీరుకు వేణుపై ప్రేక్షకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవలే ఓటీటీలో విడుదలై మరింత ఆదరణ దక్కించుకుంది. పల్లెల్లో ఆరుబయట స్క్రీన్‌లు ఏర్పాటు చేసుకుని మరీ ఈ సినిమాను ప్రేక్షకులు వీక్షిస్తున్నారు. బలగం సినిమాతో డిస్ట్రిబ్యూటర్‌లకు లాభాల పంట పడింది. సుమారు రెండు కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా దాదాపు రూ. 25 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసి పదింతలు లాభాలు తెచ్చిపెట్టింది. ఇక కమర్షియల్‌గానే కాదు అవార్డుల పరంగానూ బలగం సినిమా సత్తా చాటుతుంది. ఇటీవలే బలగం సినిమా రెండు లాస్ ఏంజిల్స్ సినిమాటోగ్రఫీ అవార్డులు అందుకుంది. కాగా ఇప్పుడు మరో ఇంటర్నేషనల్ అవార్డు గెలుచుకుంది. బెస్ట్ డ్రామా ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఒనికో ఫిల్మ్ అవార్డు(ఉక్రెయిన్) సొంతం చేసుకుంది. దీనిపై చిత్రబృందం ఇదంతా ప్రేక్షకుల వల్లే సాధ్యమైందంటూ ట్వీట్ చేసింది. ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి నిర్మించాడు. సినిమా రిలీజై నెలరోజులు అవుతున్నా ఈ మూవీ కలెక్షన్‌లు స్టడీగానే ఉన్నాయి. ఈ సినిమాతో వేణుకు ఇండస్ట్రీలో మంచి అవకాశాలు వస్తున్నాయి. తన నెక్స్ట్ సినిమా కూడా దిల్‌రాజు బ్యానర్‌లోనే తెరకెక్కుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా గీతాఆర్ట్స్ నుంచి కూడా వేణుకు పిలుపు వచ్చినట్లు టాక్.

ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయి

మెదక్, ఏప్రిల్ 3:(నేటినిజం ప్రతినిధి): ఇటీవల కురిసిన వడగండ్ల వానకు ప్రధానంగా జిల్లాలోని 8 మండలాలలో మొక్కజొన్న, జొన్న వంటి పంటలు దెబ్బతిన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వడగండ్ల వాన వల్ల పంట నష్టపోయిన వివరాలను గతంలో ప్రాథమికంగా అంచనా వేసి నివేదిక అందించగా నేడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో వ్యవసాయ విస్తరణాధికారులు తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో రైతు వారీగా పక్కాగా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదిస్తున్నామని అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి వ్యవసాయ, ఉద్యాన అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో క్లస్టర్ లో గ్రామాల వారీగా, రైతు వారీగా ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు దెబ్బతిన్నాయి.. అందరు పట్టాదారులేనా లేక కౌలుదారులున్నారా వంటి వివరాలను ఏ.ఈ.ఓ.లను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తున్నామని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగులు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షిస్తూ ఈ నెల 3 వ వారంలో ఏర్పాటు చేయబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. 30 రోజులు చాలా క్లిష్టమైన రోజులని, వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కనీస నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని వరి కొనుగోలు సెంటర్లకు రైతులు తీసుకువచ్చే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. మండల స్థాయిలో రెవిన్యూ పోలీస్ సహకార సంఘం ఐకేపీ మహిళా సంఘాల అధికారులతో సమన్వయ పరచుకుంటు పంట కోత కోసే సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ధాన్యాన్ని కోసే విధంగా హార్వెస్టర్ యజమాన్యం కు తగు సూచనలు చేస్తూ ఒక క్రమపద్ధతిలో రైతులు ధాన్యం తీసుకువచ్చే విధంగా రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రత్యక్ష రాజకీయాలకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గుడ్ బై

అమరావతి ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్):వైసీపీ కీలక నేతల్లో ఒకరైన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. చంద్రగిరి నుంచి తన కుమారుడు మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేస్తారని స్వయంగా చెవిరెడ్డి ప్రకటించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎవరూ ఊహించని రీతిలో తన కుమారుడ్ని అభ్యర్థిగా ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. కుమారుడు రాజకీయాల్లోకి వస్తున్నారు సరే.. నెక్స్ట్ చెవిరెడ్డి ఏం చేయబోతున్నారు..? ఈయనకు జగన్ ఏ బాధ్యతలు అప్పగిస్తారు..? రాజకీయంగా ప్రాధాన్యత ఉండే పదవి ఉంటుందా.. లేకుంటే మరేదైనా కీలక బాధ్యతలు..? ఉంటాయా..? అనేది ఇప్పుడు అటు చంద్రగిరి నియోజకవర్గంతో పాటు.. ఏపీ రాజకీయాల్లో చర్చ నడుస్తోంది.

చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా కుమారుడ్ని ప్రకటించిన తర్వాత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో చెవిరెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నా కుటుంబం కంటే ఎక్కువగా ప్రేమించే చంద్రగిరి ప్రజలకు కొంత దూరంగా వెళుతున్నందుకు బాధపడాలో, జననేత జగనన్న వంటి మనస్సు కలిగిన నేతకు దగ్గరవుతున్నందుకు సంతోష పడాలో తెలియట్లేదు. రాష్ట్ర స్థాయిలో పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయడం, ఎన్నికల నిర్వహణ బాధ్యతలు తీసుకోవాల్సి ఉన్నందున ముఖ్యమంత్రి జగనన్నకు అతి దగ్గరగా వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే ముఖ్యమంత్రి జగనన్న సూచన మేరకు మోహిత్‌ను అభ్యర్థిగా ప్రకటిస్తున్నాను' అని చెవిరెడ్డి చెప్పుకొచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికలు లేవు

-తేల్చి చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అమరావతి ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్న వార్తలపై సీఎం జగన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. ముందస్తు ఎన్నికలు లేవని ఏపీ ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. ఎన్నికలకు ఇంకా 14 నెలలు సమయం ఉందని ఎమ్మెల్యేలకు, మంత్రులకు దిశానిర్దేశం చేయడంతో ప్రస్తుతానికి సీఎం జగన్ రెడ్డికి ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేదని స్పష్టమైంది. ఆ ఒక్క మాటతో వైసీపీ ఎమ్మెల్యేలు జేబులో చేతులు పెట్టుకుని నడుచుకుంటూ వెళ్లిపోయినంత హ్యాపీగా ఫీలయ్యారు. ముందస్తుపై ప్రకటన చేస్తారేమోనని అప్పటివరకూ కొందరు ఎమ్మెల్యేలు మదనపడ్డారు. వాళ్లంతా రిలాక్స్ కావడం విశేషం. అంతేకాదు.. పనిలోపనిగా తనకు బాకా ఊదని, ప్రజాపక్షం నిలిచే మీడియాపై కూడా తన అక్కసు వెళ్లగక్కారు. 60 మందికి టికెట్లు ఇవ్వమని ప్రచారం చేస్తున్నారని, ఒక్కో ఎమ్మెల్యేని టార్గెట్ చేసి విషప్రచారం చేస్తున్నారని జగన్‌రెడ్డి ఎమ్మెల్యేలతో చెప్పడం గమనార్హం. అసత్య ప్రచారాలను మనంతిప్పికొట్టలేకపోతున్నామని ఎమ్మెల్యేలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి లబ్దిదారుడిని మన ప్రచారకర్తగా తయారు చేసుకోవాలని, ఆగస్టు నాటికి గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం పూర్తి చేయాలని జగన్‌రెడ్డి ఎమ్మెల్యేలకు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అయితే.. ఈ వర్క్‌షాప్ సాక్షిగా జగన్ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఏం చేశారో ఎమ్మెల్యేలతో కూడా చెప్పుకోలేని దుస్థితిలో పడిపోయారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో.. అభివృద్ధి పనులపై జనం తమను నిలదీస్తున్నా.. వచ్చే ఎన్నికల్లో టికెట్ రావడానికి ఈ కార్యక్రమంతో ముడిపెట్టడంతో ఇష్టం లేకున్నా వారు పాల్గొంటూ వస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, నగదు పంపిణీ, లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలకు ఎలాంటి భాగస్వామ్యం లేదు. వలంటీర్లదే పెత్తనం. దీంతో నియోజకవర్గాల్లో తమకు విలువ లేకుండా పోయిందని ఎమ్మెల్యేలు లబోదిబోమంటున్నా జగన్ గానీ, నాయకత్వంగానీ పట్టించుకోవడం లేదు. పార్టీ, అధికారిక సమావేశాల్లో ఐ-ప్యాక్ బృందం సభ్యులు జగన్ ప్రతినిధుల్లా హాజరవుతున్నారు. ఎమ్మెల్యేల పనితీరుపై అక్కడి నుంచే నాయకత్వానికి నివేదికలు పంపుతున్నారు. దీనికితోడు తమ కదలికలపై అనుక్షణం సొంత ప్రభుత్వమే నిఘా పెట్టడం వారు నపించలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి ఎన్నికలు జరిగాయి. దొంగ ఓట్లను చేర్పించినా.. పదో తరగతి కూడా చదవనివారిని గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేయించినా.. చివరకు భారీఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడినా.. మూడు స్థానాల్లోనూ వైసీపీ ఘోరంగా ఓడిపోయింది. ఈ మూడు పట్టభద్ర స్థానాల పరిధిలో 9 ఉమ్మడి జిల్లాలు, 108 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పది లక్షల మంది విద్యావంతులు ఓటర్లుగా ఉన్నారు. వీరందరూ ఒకే విధంగా ఆలోచించి మరీ అధికార పార్టీని ఓడించి.. ప్రతిపక్ష తెలుగుదేశాన్ని భారీ ఆధిక్యంతో గెలిపించారు. మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో తమ ఉద్దేశమేమిటో తెలియజేశారు.

సరిలేరు పొంగులేటికెవ్వరు.!

- గ్రూప్ -1 పరీక్ష రద్దుతో ఒత్తిడికి లోనైన వికలాంగ నిరుద్యోగ యువతికి మాజీ ఎంపీ చేయూత
- రూ. 25వేలు ఆర్థిక సాయం
- నిరుద్యోగులందరికీ అండగా ఉంటానని హామీ

భద్రాద్రికొత్తగూడెం, ఏప్రిల్ 3 (నేటినిజం ప్రతినిధి) : హామీ ఇవ్వడమే కాదు... ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో పొంగులేటికి ఎవరూ సరిలేరనేది మరోమారు నిరూపితమైంది. ఇటీవల జరుగుతున్న వరుస ఆత్మీయ సమ్మేళనాలతో పాటు రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో పలుమార్లు నిర్వహించిన నిరుద్యోగ యువత అవగాహన సదస్సుల్లోనూ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన నిరుద్యోగ యువతీ, యువకులకు అండగా ఉంటానని చెబుతూ వస్తున్నారు. చెప్పడమే కాదు తాజాగా అది నిజమని నిరూపించి చూపించారు. భద్రాచలానికి చెందిన భవానీ అనే వికలాంగ నిరుద్యోగ యువతి ఇటీవల గ్రూప్ -1 పరీక్ష రాసింది. పేపరు లీకేజీ వ్యవహారం కారణంగా ప్రభుత్వం ఆ పరీక్షను రద్దు చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో సదరు వికలాంగ యువతీ ఒత్తిడికి లోనైంది. నెలలు తరబడి కష్టపడి చదివి రాసిన పరీక్షను రద్దుచేయడంతో తనకు ఇక ప్రభుత్వ ఉద్యోగం రాదేమోనని...కుటుంబానికి అండగా ఉండలేనేమోనని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం రాత్రి నేరుగా ఆ యువతి ఇంటికి వెళ్లారు. తనకి తన కుటంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా రూ.25 వేలను అందజేసి ఆ యువతిలో మనోధైర్యం నింపారు. తనకే కాదు... తన లాంటి వేలాది మంది నిరుద్యోగులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు నిరుద్యోగ యువతీ, యువకులకు పొంగులేటి భరోసా ఇచ్చారు.

సిల్చర్‌లో మరియు పరిసర ప్రాంతాలలో జీవన సౌలభ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:సిల్ చర్ లో మరియు ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో 'జీవించడం లో సౌలభ్యాన్ని' మెరుగుపరుస్తున్నటువంటి అభివృద్ధి పనుల పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ శ్రీ రాజ్ దీప్ రాయ్ పలు ట్వీట్ లలో సిల్ చర్ యొక్క అభివృద్ధి ప్రస్థానాన్ని గురించి తెలియజేశారు. అది విద్య గాని, లేదా స్వచ్ఛత గాని, లేదా ఆరోగ్య సంరక్షణ గాని, లేదా నీటి సరఫరా గాని, లేదా పర్యావరణం గాని, లేదా రవాణా గాని, లేదా తక్కువ ఖర్చు లో గృహ నిర్మాణం గాని, లేదా సురక్ష- భద్రత మరియు సార్వజనిక సేవలు గాని, లేదా జీవించడం లో నాణ్యత గాని మెరుగుపడింది అని, అలాగే ఆ ప్రాంతం లో ఆర్థిక సామర్థ్యం కూడా మెరుగైంది అని ఆయన వెల్లడించారు. సిల్ చర్ మరియు పరిసర ప్రాంతాలలో ప్రజల యొక్క జీవనం లో సౌలభ్యాన్ని పెంపొందింప చేస్తున్నటువంటి సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పిఎమ్ జిఎస్ వై), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎమ్ఎవై-జి) మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను గురించి కూడా ఆయన వివరించారు.

పార్లమెంట్ సభ్యుడు చేసిన ట్వీట్ కు ప్రధాన మంత్రి సమాధానాన్ని ఇస్తూ,"అభివృద్ధి తాలూకు ఫలాలు సిల్ చర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో 'జీవన సౌలభ్యాన్ని' మెరుగుపరుస్తుండడం సంతోషదాయకం." అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

ఇంట్లో తండ్రి మృతదేహం.. దుఃఖాన్ని దిగమింగుకుని పది పరీక్షలకు హాజరు

నిర్మల్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కొడుకును గొప్పగా చదివించి ప్రయోజకుడిని చేయాలని ఓ తండ్రి ఎన్నో కలలు కన్నాడు. కుమారుడి బంగారు భవిష్యత్ కోసం ఆ తండ్రి పడరాని కష్టం పడ్డాడు. జీవితానికి తొలి మెట్టు అయిన పది పరీక్షలకు బాగా చదువుకోవాలని కుమారుడికి తండ్రి పదేపదే చెప్పాడు. చదువుకుంటేనే భవిష్యత్ బిడ్డా.. ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని బుద్ధి మాటలు చెప్పాడు. సరిగ్గా పది పరీక్షల ప్రారంభానికి ముందే ఆ తండ్రి కన్నుమూశాడు. ఇంట్లో తండ్రి మృతదేహం ఉన్నప్పటికీ.. తండ్రి కలను సాకారం చేయాలనే సంకల్పంతో.. కుమారుడు తన దుఃఖాన్ని దిగమింగుకుని పది పరీక్షలకుహాజరయ్యాడు. పరీక్ష ప్రారంభానికి ముందు తన తండ్రిని గుర్తు చేసుకుని ఆ విద్యార్థి విలపించడంతో తోటి విద్యార్థులు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లాకడెం మండలంపెద్దబెల్లాల్ పంచాయతీ పరిధిలోని మొర్రిగూడెం గ్రామానికి చెందిన తక్కళ్ల వెంకటి(40) ఆదివారం రాత్రి మృతి చెందాడు. కాగా ఆయన చిన్న కొడుకు తక్కళ్ల రోహిత్ సోమవారం తండ్రి మరణాన్ని దిగమింగుకొని కడెం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షకు హాజరయ్యాడు. కొంతకాలంగా తక్కళ్ల వెంకటి [illegible] బాధపడుతుండగకుటుంబ సభ్యులు ఇటీవల నిర్మల్ దవాఖానకుతీసుకెళ్లారు. వారం రోజులుగా చికిత్స పొందుతూ, ఆదివారం రాత్రి మృతి చెందాడు. కాగా, చిన్న కొడుకు రోహిత్ సోమవారం మొదటి రోజు పరీక్ష రాసిన అనంతరం దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఏడుస్తూనే రోహిత్ పరీక్షా కేంద్రానికి రాగా, తోటి మిత్రులు కూడా కన్నీటి పర్యంతమయ్యారు.

వంట గ్యాస్ ధర తగ్గించాలని ఆర్థిక మంత్రికి మహిళల మొర

చెన్నై ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వంట గ్యాస్ ధర తగ్గించాలని తమిళనాడు కాంచీపురం జిల్లాలోని పజయసీవరం గ్రామంలో స్థానిక మహిళలు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. సహాయ మంత్రి ఎల్ మురుగన్‌తో కలిసి గ్రామంలో ప్రచారానికి వచ్చిన సందర్భంగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేమని ఆర్థిక మంత్రికి మొరపెట్టుకున్నారు. తనను కలిసిన మహిళలతో కొద్దిసేపు ముచ్చటించిన నిర్మలా సీతారామన్ ప్రభుత్వ పథకాలతో మీరు లబ్ధి పొందుతున్నారా అని వారిని ప్రశ్నించారు. వంట గ్యాస్ ధర అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా నిర్ణయిస్తారని మంత్రి మహిళలకు వివరించారు. మన దేశంలో వంట గ్యాస్ లేదని, మనం దాన్ని దిగుమతి చేసుకుంటామని చెప్పారు. ఈ క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరిగితే దేశంలోనూ ధర పెరుగుతుందని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో వంట గ్యాస్ ధర తగ్గితే ఇక్కడ కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అయితే గత రెండేండ్లుగా వంట గ్యాస్ ధర తగ్గలేదని అన్నారు.

యువత డ్రక్స్ మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు గురికాకుండా క్రీడలో రాణించాలి

- రైతుసంఘంజిల్లానేత బండిరమేష్-డివైయఫ్ఐ రాష్ట్రకమిటీసభ్యులు చింతలరమేష్‌లు పిలుపు
- డివైయఫ్ఐ ఆధ్వర్యంలో కామంచికల్ గ్రామంలో క్రికెట్ పోటీలు
- విజేతలకు బహుమతులు వితరణ చేసిన ప్రతాపనేని వెంకటేశ్వర్లు

ఖమ్మం,ఏప్రిల్ 3: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులు యువకులు డ్రక్స్, మాదకద్రవ్యలకు చెడు వ్యసనాలకు గురికాకుండా క్రీడలో రాణించాలని రైతు సంఘం జిల్లా నేత బండి రమేష్, డివైయఫ్ఐ రాష్ట్రకమిటీసభ్యులు చింతల రమేష్ లు పిలుపునిచ్చారు. డివైయఫ్ఐ ఆధ్వర్యంలో కామంచికల్ గ్రామంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. అననీతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానోత్సవం చేయడం జరిగింది. ప్రథమ బహుమతిని గ్రామ మాజీ సర్పంచ్ ఆదర్శనేత అమరజీవి ప్రతాపనేని సత్యనారాయణ, జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, రూ,5000 షీల్డ్స్, ద్వితీయ బహుమతి రూ,3000 షీల్డ్స్ ని బహుకరించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ నేడు సమాజంలో యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను ఆగం చేసుకుంటునారని వారు తెలిపారు. చెడు అలవాట్లకు గురికాకుండా యువత క్రీడలలో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి చెరుకూరి మురళీకృష్ణ, డివైయఫ్ఐ గ్రామ కార్యదర్శి వంశీ, నాయకులు ముస్తఫా, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి సూరత్ సెషన్స్ కోర్టు ఊరట

సూరత్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సూరత్ సెషన్స్ కోర్టు ఊరట నిచ్చింది. బెయిల్ గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మోదీ ఇంటిపేరుకు సంబంధించి పరువు నష్టం కేసులో జ్యుడీషియల్స్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సెషన్స్ కోర్టును రాహుల్ ఆశ్రయించగా.. కోర్టు పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ మేరకు బెయిల్‌ను పొడి గించింది. పిటిషన్‌పై విచారణ ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా రాహుల్ గాంధీతో పాటు ఆయన సోదరి ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. 2013 కర్ణాటకలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై గుజరాత్‌కు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు వేశారు. పలు మార్లు విచారణ జరిపిన కోర్టు.. దోషిగా నిర్ధారిస్తూ మార్చి 23న రెండేళ్ల శిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. అయితే, హైకోర్టులో తీర్పును సవాల్ చేసుకునేందుకు నెల రోజులు గడువు ఇచ్చింది. ఆ తర్వాత లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌పై అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలో రాహుల్ సూరత్ సెషన్స్ కోర్టులో తనకు విధించిన శిక్షతో పాటు సస్పెన్షన్‌పై అప్పీల్ చేశారు. బెయిల్‌ను పొడిగించిన కోర్టు.. సస్పెన్షన్‌పై విచారణను మే 3వ తేదీకి వాయిదా వేసింది.

న్యూ ఢిల్లీలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ యొక్క వజ్రోత్సవాలను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) యొక్క వజ్రోత్సవాల ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో ఈ రోజు న ప్రారంభించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్ వెస్టిగేషన్ ను భారత ప్రభుత్వం లోని దేశీయ వ్యవహారాల శాఖ ఒక తీర్మానం ద్వారా 1963 వ సంవత్సరం లో ఏప్రిల్ 1 వ తేదీ నాడు ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమం లో భాగం గానే, విశిష్ట సేవకు గాను రాష్ట్రపతి పోలీస్ పతకం మరియు సిబిఐ కి చెందిన అతి ఉత్తమ అధికారుల కు బంగారు పతకం ల విజేతల కు ఆయా పురస్కారాల ప్రదానం సైతం చోటు చేసుకొంది. పురస్కార విజేతల కు పతకాల ను ప్రధాన మంత్రి అందజేశారు. ప్రధాన మంత్రి శిలాంగ్, పుణె లో మరియు నాగ్ పుర్ లో నూతనంగా నిర్మాణం జరిగినటువంటి సిబిఐ కార్యాలయ భవన సముదాయాల ను కూడా ప్రారంభించారు. ఆయన సిబిఐ యొక్క వజ్రోత్సవ సంవత్సరానికి గుర్తు గా ఒక తపాలా బిళ్ల ను మరియు స్మారక నాణేన్ని విడుదల చేయడం తో పాటు గా సిబిఐ యొక్క ట్విటర్ హేండిల్ ను కూడాను ప్రారంభించారు. అలాగే ఆయన సిబిఐ యొక్క పరిపాలన సంబంధి తాజా సూచన ల పుస్తకాన్ని, ఏన్ అలర్ట్ ఇన్ బ్యాంక్ ఫ్రాడ్ ? కేస్ స్టడీస్ ఎండ్ లర్నింగ్, ఇన్ పర్ స్యూట్ ఆఫ్ జస్టిస్ ? సుప్రీం కోర్ట్ జడ్జ్ మెంట్స్ ఆన్ సిబిఐ కేసెస్ మరియు ఏ హేండ్ బుక్ ఆన్ ఇంటర్ నేశనల్ పోలీస్ కోఆపరేశన్ ఫార్ ద ఎక్స్ చేంజ్ ఆఫ్ ఫారిన్ లోకేటెడ్ ఇంటలిజెన్స్ ఎండ్ ఎవిడెన్స్ అనే పుస్తకాల ను కూడా ఆవిష్కరించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, సిబిఐ యొక్క వజ్రోత్సవాల సందర్భం లో అందరి కి అభినందనల ను తెలియజేశారు. ఈ సంస్థ దేశం లో ముఖ్య దర్యాప్తు సంస్థ గా 60 సంవత్సరాల యాత్ర ను పూర్తి చేసింది అన్నారు. ఈ ఆరు దశాబ్దాలు సంస్థ యొక్క అనేక కార్యసాధనల తో అలంకరించబడ్డాయని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, సిబిఐ కి సంబంధించినటువంటి అంశాల తో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ల సేకరణ ను సైతం ఈ రోజు న ప్రారంభించడం జరిగింది. ఈ గ్రంథం సిబిఐ యొక్క చరిత్ర తాలూకు సమగ్ర దర్శనాన్ని మనకు అందిస్తుందని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

బహుళ నగరాల లో, కొత్త కార్యాలయాలు అనే ఏమి, ట్విటర్ హేండిల్ అనే ఏమి లేదా ఇతర సదుపాయాలు గాని వాటిని కూడాను ఈ రోజు న ప్రారంభించడం జరిగింది, అవి సిబిఐ ని బలపరచడం లో ఒక కీలకమైన పాత్ర ను పోషించగలుగుతాయి అని ప్రధాన మంత్రి అన్నారు. "సిబిఐ తన శ్రమ ద్వారా ను మరియు కౌశలం ద్వారా ను దేశం లోని సామాన్య పౌరుల లో విశ్వాసాన్ని పాదుకొల్పారు" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు కు కూడాను పరిష్కారం అంటూ దొరకని కేసు ఏదయినా వచ్చిందంటే గనక, సదరు కేసు ను సిబిఐ కి అప్పగించాలి అనేటటువంటి ఒక సాధారణమైనటువంటి అవగాహన ఒక దయినప్పుడు అని ఆయన అన్నారు. డిమాండ్ చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. లోకల నమ్మకాన్ని గెలుచుకొనే అసాధారణమైన కార్యాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, "అందరి నోట సిబిఐ పేరే వినపడుతుంది. అది (సిబిఐ) సత్యాని కి మరియు న్యాయాని కి ఒక బ్రాండు వంటిది" అని అభివర్ణించారు. ఈ 60 సంవత్సరాల యాత్ర లో సిబిఐ తో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరి కి ప్రధాన మంత్రి అభినందనల ను తెలియ జేశారు.

పురస్కార విజేతల ను ప్రధాన మంత్రి అభినందిస్తూ, బ్యూరో ను నిరంతరం ఒక మెట్టు పైనే ఉండవలసిందని సూచించారు. ప్రతిపాదిత చింతన్ శివిర్ గతం నుండి నేర్చుకోవాలని మరి ఒక 'వికసిత్ భారత్' ను ఆవిష్కరించాలి అనే ప్రతిజ్ఞ ను కోట్ల భారతీయులు స్వీకరించినటువంటి మహత్తరపూర్వమైన అమృత కాలాన్ని దృష్టి లో పెట్టుకొని భవిష్యత్తు కోసం ప్రణాళిక ను రచించుకోవాలి అని ఆయన అన్నారు. వృత్తికుశలత కలిగినటువంటి మరియు దక్షత కలిగినటువంటి సంస్థలు లేనిదే ఒక 'వికసిత్ భారత్' సాధ్యపడదు, అంటే ఇది సిబిఐ భుజస్కంధాల మీద ఒక పెద్ద బాధ్యత ను ఉంచుతోందన్న మాట అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు.

బహుళ పార్శ్వాలు కలిగినటువంటి మరియు బహుళ విభాగాలను కలిగివున్నటువంటి సంస్థ గా పేరుతెచ్చుకొన్నందుకు గాను సిబిఐ ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఆ సంస్థ యొక్క పరిధి విస్తరించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భం లో ప్రస్తావించారు. దేశం లో నుండి అవినీతి ని పారద్రోలడం అనేదే సిబిఐ యొక్క ప్రధానమైనటువంటి బాధ్యత గా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "అవినీతి అనేది ఓ సాధారణమైనటువంటి నేరం కాదు, అది పేదల యొక్క హక్కుల ను గుంజేసుకొంటుంది. అది అనేక ఇతరమైన నేరాల కు జన్మ ను ఇస్తుంది. న్యాయం మరియు ప్రజాస్వామ్యాల మార్గం లో అవినీతే ఒక అతి పెద్దదైనటువంటి అడ్డంకి గా ఉన్నది" అని ఆయన అన్నారు. ప్రభుత్వ వ్యవస్థ లో అవినీతి అనేది ప్రజాస్వామ్యాన్ని ఆటంక పరుస్తుంది మరి దీని వల్ల మొదట గా జరిగే నష్టం ఏమిటి అంటే అది యువతీయువకుల కల లు చెదరిపోతాయి. ఇలాగ ఎందుకు అని అంటే, అటువంటి పరిస్థితుల లో ప్రతిభ ను హతమార్చివేస్తూ ఒక విధమైన ఇకోసిస్టమ్ విస్తరిస్తుంది అని ఆయన అన్నారు. అవినీతి అనేది ఆశ్రిత పక్షపాతాన్ని, బంధు ప్రీతి ని మరియు వంశవాద వ్యవస్థ ను వృద్ధిచేస్తుంది, ఆశ్రిత పక్షపాతం, బంధు ప్రీతి లు దేశం యొక్క బలాన్ని హరించి వేస్తాయి, ఫలితం గా అభివృద్ధి కి అడ్డు ఎదురవుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

-జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అరుణా రాఘవ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 3:(నేటినిజం ప్రతినిధి): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అరుణా రాఘవ రెడ్డిపేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. సోమవారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరైయోధుడు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాట స్ఫూర్తికి దొడ్డి కొమురయ్య ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆయన పోరాటం ప్రజలందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గొల్ల, కుర్మల అభివృద్ధికీ పెద్ద పీట వేస్తున్నారనీ అన్నారు. అందులో భాగంగానే గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలు బలహీన వర్గాల కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు.

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూభూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ పవన్ కుమార్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి మోహన్ రావు, జిల్లా రవాణా అధికారి కొండల్ రావు,జిల్లా పౌర సంబంధాల అధికారి దశరథం, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-వాహన నియమాలపై ప్రధాన దృష్టి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 3:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి, పోలీసులకు సహకరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ ముందు జిల్లా ఎస్పీ, పట్టణ సిఐ, ట్రాఫిక్ ఎస్ఐలతో కలసి వాహనాల తనిఖీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు ట్రాఫిక్ కు అంతరాయం కలుగడానికి కారణం అవుతున్న రోడ్డు నియమ, నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకునే పక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మార్చ్ 26 నుండి ఏప్రిల్ 02 వరకు నిర్వహించిన ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమాల మీద అవగాహన కల్పించి, ట్రాఫిక్ నియమాలు పాటించని వారి మీద కేసులు నమోదు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూవాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఎక్కువశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి వాహనాలు దారుడు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్,సీటు బెల్టు ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు వాహనాల నెంబర్లను ట్యాంపరింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, పెద్దపెద్ద శబ్దాలు వచ్చేలా వాహనాలకు ఆదనపు సైలెన్స్ ర్లను బిగించి, శబ్దకాలుష్యానికి కారణవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాల ప్లేట్ నెంబర్లను ట్యాంపరింగ్ చేసి వాహనాలు నడిపేవారితో పాటు సదరు వాహనాలకు సంబంధించిన యజమానులపై కూడా క్రిమినల్ కేసులను నమోదుచేస్తామని హెచ్చరించారు. వివిధ రకాల వాహనాల క్రయవిక్రయాల సందర్భంగా సదరు వాహనదారులు తమపేరిట వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. విక్రయాల సందర్భంగా ఎలాంటి ధృవపత్రాలు ఏర్పాటు చేసుకోనట్లయితే కొనుగోలు చేసిన వాహనదారులు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా వాహనాలను విక్రయించిన వారే ఇందుకు భాద్యులుగా భావిస్తూ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగిన సందర్భాల లో తమపేరిట వాహనం రిజిస్ట్రేషన్ కలిగిఉన్నట్లైతే భీమాసౌకర్యం వర్తిస్తుందని, లేనట్లయితే క్రిమినల్ కేసులు నమోదవుతాయనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ఆటోలల్లో పరిమితి వరకే ప్రజలను ఎక్కించుకోవాలని, పరిమితికి మించి ఎక్కించుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు..

గత వారం రోజుల్లో స్పెషల్ డ్రైవ్ లో జిల్లాలోని పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో వాహనాలు తనిఖీ చేపట్టగా నెంబర్ ప్లేట్ లేని 458 వాహనాలు సీజ్ చేయడంతో పాటు నెంబర్ ప్లేట్ లేని 423 వాహనాలను గుర్తించి అక్కడికక్కడే నెంబర్ ప్లేట్ బిగించి పంపివ్వడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 219 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు హెల్మెట్ ధరించకుండా, రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ మొదలగు ట్రాఫిక్ నియమాలు పాటించని 1754 వాహనాలపై స్పాట్ చాలన్స్ విధించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 28 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల టౌన్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు శ్రీకాంత్, రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవ : జిల్లా జడ్జి సునీత

నిజామాబాద్, ఏప్రిల్ 3: వేసవికాలంలో ప్రజల దాహార్తి కోసం వెలమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం మానవసేవే మాధవ సేవగా ప్రాచీన సూక్తికి నిజరూపంగా నిలుస్తున్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. జిల్లా కోర్టు ప్రధాన కూడలిలో జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా జడ్జి ప్రారంభించి ప్రసంగించారు. వేసవి కాలంలో దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఉపకరిస్తుందని అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణానికి వచ్చే వందలాది మంది కక్షిదారుల, ఇతరుల నీటి అవసరాన్ని తీర్చే తీరును, సేవను కొలవలేమని పేర్కొన్నారు. వెలమ సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలకు చలివేంద్రం దిక్సూచిగా నిలుస్తుందని జిల్లా జడ్జి అభిలాషించారు. వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్ కిషన్ రావు మాట్లాడుతూ గత పద్నాలుగు ఏళ్లుగా చలివేంద్రం నిర్వహిస్తున్నామని సంగ సామాజిక సేవలో కలికి తురాయిగా నిలిచిందని తెలి పారు. వేసవికాలంలో తాగునీరు అవసరాన్ని గుర్తించి ప్రారంభించినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ పిపి దాదన్నగారి మదు సుధన్ రావు, వెలమ సంఘం ఉత్సురాలు గోదాదేవి, ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ రావు, సభ్యులు రవీందర్ రావు, బాబురావు జలపతిరావు, సంజీవ రావు, ప్రభుత్వ ప్లీడర్ శ్రీహరి ఆచార్య, పబ్లిక్ ప్రాసి క్యూటర్ రవిరాజ్, బార్ అధ్య క్షుడు దేవదాసు, ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ది దొరల పాలన పొంగులేటి ఫైర్

ఖమ్మం ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎప్పుడు వచ్చాం కాదన్నయ్యా బుల్లెట్ దిగిందా లేదా ఇది ఓ సినిమాలోని పంచ్ డైలాగ్. దీనికి అప్పట్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు అదే మాటను రాజకీయాల్లో సైతం వాడుతున్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా దాన్ని వల్లిస్తున్నారు. తాజాగా ఖమ్మంలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. ఇన్నాళ్లు పార్టీకి సేవ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ కు టాటా చెప్పారు. బీజేపీలో చేరతారనే టాక్ వినిపిస్తోంది. కానీ ఇంతవరకు ఆయన నిర్ణయం ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పై నిప్పులు చెరుగుతున్నారు. కేసీఆర్ ది దొరల పాలన అంటూ విమర్శిస్తున్నారు. నీళు నిధులు నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చి మొండిచేయి చూపిస్తున్నారు. అధికారమే పరమావధిగా వారి పాలన సాగుతోంది. ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో వెనకుండిపోయారు. ప్రజల కష్టాలు పట్టకుండా సొంత ఎజెండాతో ముందుకు వెళ్తున్నారు. మూడోసారి ముచ్చటగా అధికారం చేజిక్కించుకోవాలని పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగానే మరోమారు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారు. మా తాతలు నేతులు తాగారు మా మూతులు వాసన చూడండి అన్నట్లుగా కేసీఆర్ పాలన సాగుతోందని విమర్శించారు. మౌలిక సమస్యలు కాకుండా ఇతర వాటిపై నిధులు ఇవ్వడంతో ప్రజల అవసరాలు తీరడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయనుకుంటే ఇంకా దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇలాంటి ముఖ్యమంత్రిని ఎన్నడు చూడలేదని పలువురు పేర్కొంటున్నారు. పనులు చేయకున్నా చేసినట్లు చూపించుకుంటూ ప్రజల జీవితాల్లో చీకటిని నింపుతున్నారని దుయ్యబట్టారు.

కేసీఆర్ పతనం ఖమ్మంలోని అశ్వారావుపేట నుంచే ప్రారంభం అవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటూ దేశంలో బీజేపీని అడ్డుకోవాలని చూస్తున్నారు కానీ రాష్ట్రంలో తనకే ఓటమి ఎదురు కానుందనే ఆలోచన చేయడం లేదు. ఇక్కడ సరైన బలం లేకనే దేశంలో బీజేపీని ఎదుర్కొంటామని చెబుతున్నారు.

ఇదెలా ఉందంటే ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లుందన్నారు కూట్లో రాయి ఏరలేనోడు ఏట్లో రాయి ఏరినట్లు ఉందన్నారు. ఉత్తరాది వారు దక్షిణాది వారిని అధికారంలోకి రానీయడమంటే కలే అన్నారు. అది కేసీఆర్ కంటున్న పగటి కలగా అభివర్ణిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు భంగపాటు తప్పదన్నారు. కల్లబొల్లి మాటలతో ఇన్నాళ్లు పబ్బం గడుపుకున్న కేసీఆర్ కు రాబోయేవి గడ్డు రోజులే అని జోస్యం చెప్పారు. మూడోసారి అధికారం అంత సులభం కాదు. కానీ మాకు ఎదురే లేదని గర్వంతో బీఆర్ఎస్ నేతలు ఉంటున్నారు. ఎవరైనా మాట్లాడితే వారిపై అందరు మూకుమ్మడిగా లేస్తున్నారు. దీంతో వారి బాగోతం బయటపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఇంటికి సాగనంపడం ఖాయమే. సర్వేలన్ని కూడా అదే చెబుతున్నాయనన్నారు. అందుకే నేతల్లో అంతర్మథనం మొదలైందని చెప్పారు. మొత్తానికి రాజకీయాలు ఎటు వైపు వెళతాయో తెలియడం లేదని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయికి పోటీలకు అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాజెక్టుల ఎంపిక

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 3:(నేటనిజం ప్రతినిధి): కళాశాల విద్యాశాఖ వారు నిర్వహించే జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల రాష్ట్రస్థాయి పోటీలకు అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఏడు స్టడీ ప్రాజెక్టులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెద్ద కళాశాలలకు దీటుగా అగ్రహారం కళాశాల నుండి ఏడు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అత్యద్భుతమని వారు వెల్లడించారు. ఈ ఫలితం కళాశాల అధ్యాపకుల మార్గదర్శనంలో విద్యార్థుల రూపొందించిన నాణ్యమైన స్టడీ ప్రాజెక్టులకు ఒక నిదర్శనమని పేర్కొన్నారు. గత నెలలో కళాశాల నుండి 12 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపగా వాటిలో 7 ప్రాజెక్టులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపిక కాబడిన ప్రాజెక్టులలో తెలుగు సబ్జెక్టులో డాక్టర్ ఆర్ అర్జున్ మార్గదర్శనంలో 'వేములవాడ యొక్క ప్రాచీనత ప్రాధాన్యత - జైన శివ సాహిత్యం' పై రూపొందించిన ప్రాజెక్టు, ఇంగ్లీష్ లో డాక్టర్ ఎన్ శ్రీనివాసులు మార్గదర్శనంలో రూపొందించిన 'ఇంపాక్ట్ ఆఫ్ సోషల్ ప్రాబ్లమ్స్ వైల్ లర్నింగ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్' ప్రాజెక్ట్, కామర్స్ లో డాక్టర్ ఎం మల్లారెడ్డి మార్గదర్శనంలో 'పర్సెప్షన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ టువార్డ్స్ డిజిటల్ పేమెంట్స్ ఏ స్టడీ ఆఫ్ సిరిసిల్ల టౌన్' అనే ప్రాజెక్టు, కంప్యూటర్ సైన్స్ లో కే మధుబాబు మార్గదర్శనంలో రూపొందించిన 'కంప్యూటరైస్డ్ స్టడీ ఆఫ్ రిజల్ట్ మేనేజ్మెంట్ సిస్టం ఆఫ్ స్టూడెంట్స్' అర్థశాస్త్రంలో డాక్టర్ అఫ్సారి ఉస్మాని మార్గదర్శనంలో 'మెజర్స్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఫర్ ఫుడ్ సెక్యూరిటీ స్టడీ ఇన్ రాజన్న సిరిసిల్ల' బాటనీలో డాక్టర్ టి శ్రీనివాస్ మార్గదర్శనంలో రూపొందిన 'స్టడీస్ ఆఫ్ ఫైటో కెమికల్ స్క్రీనింగ్ ఆఫ్ కోకోనట్ వాటర్' ప్రాజెక్ట్ ఫిజిక్స్ లో కే రాజేష్ మార్గదర్శనంలో రూపొందిన 'ప్రిపరేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ నికెల్ ఆక్సైడ్ థిన్ ఫిలిమ్స్ బై స్ప్రేలిసిస్ ఫర్ గ్యాస్ సెన్సింగ్ అప్లికేషన్స్' సబ్జెక్టులకు సంబంధించిన ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన విద్యార్థులు అధ్యాపకుల మార్గదర్శనంలో త్వరలో రాష్ట్రస్థాయి పోటీలలో తమ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల విద్యార్థులు అధ్యాపకులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్, జిజ్ఞాస సమన్వయకర్త డాక్టర్ అఫ్సారి ఉస్మాని, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ ఎం మల్లారెడ్డి డాక్టర్ ఎన్ రమాదేవి డాక్టర్ ఎం ప్రభాకర్ కే రాజేష్ డాక్టర్ ఎన్ శ్రీనివాసులు వై నారాయణ వై నరసయ్య కేవై కరుణ ఏవో అంజాద్ అలీ, కే మధుబాబు, ఎం దీపిక ఆర్ అర్జున్ ఎం డి ఫకీర్ బాబా ఎల్ రమేష్ బాబు నిర్మల అభినందించారు.

నిరుపేద విద్యార్థికి డాక్టర్ గోలి మోహన్ చేయూత

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 3:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం పెగ్గర్ల గ్రామానికి చెందిన నర్మల ఉమా అనే నిరుపేద విద్యార్థినికి డాక్టర్ గోలి మోహన్ చేయూత అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని నర్మల ఉమా చదువులో మెరుగైన ప్రతిభను కనబరుస్తోంది. కాగా భవిష్యత్తులో డాక్టర్ కావాలని కోరిక ఉండడంతో ఆర్థిక సమస్యల వలన ఇబ్బంది పడుతోంది. దీంతో తన చదువుకు తోడ్పాటు అందించాలని డాక్టర్ గోలి మోహన్ ని సంప్రదించగా డాక్టర్ గోలి మోహన్ వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ఉమా ఉన్నత చదువులకు తోడ్పాటు అందిస్తానని, గోలి మోహన్ భరోసా కల్పించారు. అనంతరం గోలి మోహన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ప్రతి పేదింటి బిడ్డ చదువుకోవాలదే తన ఆశయం అన్నారు. చదువుపై ఆసక్తి ఉండి ఆర్థిక స్తోమత లేకుంటే చేయూత అందిస్తానని అన్నారు. ప్రతి ఒక్క పేదింటి బిడ్డ చదువుకోవాలని, నిరాశ పడకుండా ముందుకు సాగాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఒక మంచి ప్రణాళికతోని విద్యనే లక్ష్యంగా ఈ నియోజకవర్గాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకెళ్తానని తెలియజేశారు.

పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

కరీంనగర్, ఏప్రిల్ 3: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో సోమవారం నాడు తెలంగాణ సాయుధరైతాంగ పోరాటానికి ఆద్యుడైన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు జరిగాయి. పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడుతోపాటు కమీషనరేట్ కు చెందిన అధికారులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జీవితాన్ని సమాజంలోని ప్రతిపౌరుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్య పోరాట సంగ్రామంలో దొరి కొమురయ్యను ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగి విజయం సాధించారని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకోసం కృషిచేయాలని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకుని ముందుకుసాగాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, అన్నిస్థాయిలకు చెందిన అధికారులు, సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్ (శాంతిభద్రతలు), జి చంద్రమోహన్ (పరిపాలన), ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారి గైట్ మహేష్ బాబాసాహెబ్, ఏసిపిలు విజయసారధి, మదన్ లాల్, ప్రతాప్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య, సూపరింటెండెంట్లు ఏవిఎన్ చారి, కళాధర్, పార్వతి, ఎస్ బిఐ జి వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు సురేష్, మురళి, మల్లేశంలతోపాటుగా అన్నిస్థాయిలకు చెందిన అధికారులు, సిబ్బంది. పాల్గొన్నారు.

నేడు రూరల్ పీఎస్ లో "రాణా దివస్" కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 3:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండల పోలీస్ స్టేషన్ లో నేడు మంగళవారం దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహజన ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగాఉదయం 10.30 గంటలనుండి అందుబాటులో ఉంటానని, రూరల్ మండల పరిధిలోని గ్రామాల ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను, గ్రామాల్లో ఉన్న సమస్యలను చట్టపరంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. వేములవాడ రూరల్ మండల పరిధిలోని గ్రామాల ప్రజల ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.